ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY








శుక్రవారం 27 మార్చి 2026 | సంపుటి: 28 సంచిక: 06 | Friday 27 march 2026 | Vol.No 28 Issue No .06 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in


# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,మార్చి26 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు మిగతా 2లో..



## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

- ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి
- సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష
- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి
- ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి
- ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు...
- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం.

హైదరాబాద్,మార్చి26 :రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర మిగతా 2లో..



## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

- శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ
- పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు



హైదరాబాద్,మార్చి26 : శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మిగతా 2లో..

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

- సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు
- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,మార్చి26 :తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా మిగతా 2లో..



## సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి మిగతా 2లో..

## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్**



న్యూఢిల్లీ,మార్చి26 : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం మిగతా 2లో..

## శాసనసభ్యులకు క్రీడా పోటీలు

- 28, 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ
- మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి



హైదరాబాద్,మార్చి26 : రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం మిగతా 2లో..

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సంతాపం..,
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి



హైదరాబాద్,మార్చి26 : మార్కాపురం జిల్లా రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు మిగతా 2లో..

## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

- మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం
- నేడు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మిగతా 2లో..

## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

- మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు మిగతా 2లో..

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

- టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం
- 14 మంది ప్రయాణికుల మృతి
- పలువురికి తీవ్ర గాయాలు



మార్కాపురం,మార్చి26 : మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే మిగతా 2లో..

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

- మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన పరిహారం
- క్షతగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం




అమరావతి,మార్చి26 :ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు మిగతా 2లో..

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

అమరావతి,మార్చి26 : రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్–5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం మిగతా 2లో..



## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

భద్రాచలం,మార్చి26 : శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

## ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

## శాసనసభ్యులకు క్రీడా పోటీలు

అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహాచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు,÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. భద్రాద్రి రామాలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.351 కోట్లు కేటాయించామన్నారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యం దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0-10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్టానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు...

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోదీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోదీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

### గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు.

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

### ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రజా ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, నేను, రామ్ సజీవన్ కుమారుడైన శ్రీ కన్హయ్య లాల్, రాజాపూర్ దేవపట్టి, ప్రతాప్‌గఢ్, ఉత్తర ప్రదేశ్ - 230304 చిరునామాలో నివసిస్తున్నాను, వాటాదారు అయిన శ్రీ దులీచంద్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పూర్వపు దులీచంద్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి, దులీచంద్ సిల్క్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఒక్కొక్కటి రూ. 10/- ముఖ విలువ గల 60,000 (అరవై వేలు మాత్రమే) షేర్లను కొనుగోలు చేశాను. పైన పేర్కొన్న షేర్ల అమ్మకానికి సంబంధించి ఏ వ్యక్తి/వ్యక్తులకైనా ఏ విధమైన హక్కు, యాజమాన్యం, ఆసక్తి, దావా, డిమాండ్ లేదా అభ్యంతరం ఉన్నా, వారు ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి మూడు రోజులలోపు, రాజాపూర్ దేవపట్టి, ప్రతాప్‌గఢ్, ఉత్తర ప్రదేశ్ - 230304 చిరునామాలో నివసిస్తున్న శ్రీ కన్హయ్య లాల్‌కు తమ సమాచారాన్ని లిఖితపూర్వకంగా తెలియజేయవలసిందిగా ఇందుమూలంగా కోరడమైనది. అలా చేయడంలో విఫలమైతే, ఎటువంటి దావాలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ అమ్మకం లావాదేవీ పూర్తి చేయబడినట్లుగా భావించబడును. తేదీ: 26.03.2026 ప్రదేశం: హైదరాబాద్ సంతకం/- శ్రీ కన్హయ్య లాల్ (బదిలీ గ్రహీత)

# సంపాదకీయం

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగ దీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. వేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్దాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హార్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## తాండూరులో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

**- 600 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ సీజ్**

**- కర్ణాటక తయారీ ముఠా గుట్టురట్టు**

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్ కె అన్వర్ పాషా, సిబ్బంది వినూత్న రీతిలో దాడులు నిర్వహించి, భారీ ఎత్తున విక్రయిస్తున్న కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ముఠాను పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించిన పోలీసులు, సుమారు 600 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు ఉపయోగించిన కెఏ 39 9028 నంబర్ గల వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసు వివరాలను వెల్లడిస్తూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. "ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటూ, లాభార్జనే ధ్యేయంగా కల్తీ పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. తాండూరులోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన రేపాల శ్రీధర్ (47) అనే వ్యక్తి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ బృందం దాడి చేసి అతని వద్ద నుండి 40 కేజీల కల్తీ పేస్ట్‌ను స్వాధీనం చేసుకుంది. విచారణలో భాగంగా, ఈ కల్తీ పదార్థాన్ని కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన యర్రమల్లి గిరిధర్ (40) అనే వ్యక్తి తయారు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వెంటనే మా బృందాలు బీదర్‌లోని అతని హోల్‌సేల్ షాపుపై దాడి చేసి, అక్కడ నిల్వ ఉంచిన మరో 560 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను సీజ్ చేశాయి," అని తెలిపారు. ప్రస్తుతం నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నామని, తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఇట్టి వ్యక్తులపైన కేసును నమోదు చేయడం జరిగింది. ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పు

**- సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ డి.జానకి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 26 (విజన్ ఆంధ్ర): లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యం వ్యవహరిస్తే ప్రాణాలకే ముప్పని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ ప్రాంతంలోని రిషి జూనియర్ కళాశాలలో Arrive Alive కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, త్రిబుల్ రైడింగ్ నివారణ, ఓవర్ స్పీడ్ తగ్గించడం, రాష్ డ్రైవింగ్ చేయకపోవడం, ఆపోజిట్ డైరెక్షన్‌లో ప్రయాణం చేయకూడదని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. అలాగే డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించి, ఇతరుల తప్పిదాలను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (PPT) ద్వారా ఇటీవల మహబూబ్‌నగర్ టౌన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాల వల్ల జరిగిన అనర్థాలను విద్యార్థులకు చూపించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వల్ల కేవలం మీకే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదం కలుగుతుందని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, తల్లిదండ్రులు కూడా శిక్షకు గురయ్యే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు. అదే విధంగా సోషల్ మీడియా వినియోగంపై కూడా విద్యార్థులకు సూచనలు చేస్తూ, గుర్తు తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయకూడదని, వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంపకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా అమ్మాయిలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి చర్యలు సైబర్ నేరాలకు దారి తీసే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ద్వారా రోడ్డు భద్రతపై సందేశాత్మక ప్రదర్శనలు నిర్వహించగా, సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, IT కోర్ టీం SI రవి, రిషి విద్యాలయ డైరెక్టర్ వెంకయ్య, కళాశాల ఛైర్పర్సన్ శ్రీమతి చంద్రకళా, కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, కళాబృందం సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి - రోగులకు సమయానుగుణంగా వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



బచ్చన్నపేట,మార్చి26(విజన్ ఆంధ్ర); గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది రిజిస్టర్, ఓపి రిజిస్టర్, పిల్లల వార్డు, ఇన్ పెషేంట్ వార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు. ఓపీ ద్వారా ప్రతి రోజు ఎంత మంది వైద్యం పొందుతున్నారు అలాగే ఎంత మంది గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు జరిగాయి అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీల ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, అందుకు తగ్గట్లుగా వైద్యాధికారులు, ఆశాలు పని చేయాలన్నారు. ఇన్ పెషేంట్ వార్డులోకి వెళ్లి రోగులతో మాట్లాడారు. ఏ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్నారు? అని కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఆసుపత్రి లోపల, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించాలని, చెట్లను సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి అంతా సిద్ధం

**సర్వంగ సుందరంగా ముస్తాబైన భద్రాచలం**



ఖమ్మం బ్యూరో మార్చ్ 26 (విజన్ ఆంధ్ర): రాములోరి పెండ్లి కి ముస్తాబవుతున్న భద్రాచలం. మిథిలా కళ్యాణ మండపంలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి తుమ్మల. నేడు శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ఆనవాయితీ గా సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి 351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి మరియు పునరుజ్జీవన పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి .సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం లేకుండా ఏర్పాట్ల పై మంత్రి తుమ్మల దిశా నిర్దేశం. మంత్రి తుమ్మల కామెంట్స్

సీఎం రేవంత్ రెడ్డి కి రామ భక్తుల తరపున స్వాగతం భద్రాచలం రామాలయం లో రేపు సీతారాముల కళ్యాణం లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ఆనవాయితీ గా సీఎం రేవంత్ రెడ్డి సమర్పిస్తారు. శ్రీ రాముడు నడయాడిన భద్రాచలం లో రామాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారు. మొదటి దశలో 351 కోట్లతో చేసే పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. భద్రాచలం రామాలయం తో పాటు పట్టణం అభివృద్ధి మూడు దశల్లో మొత్తం 586 కోట్లతో మాస్టర్ ప్లాన్. భద్రాచలం వచ్చే భక్తులు సౌకర్యార్థం జాతీయ రహదారులు రైల్వే కనెక్టివిటీ ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యాక గోదావరి లో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని ఇప్పటి నుంచే పనులు మొదలు పెట్టాం. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా రాముల వారి పెండ్లి నిర్వహించాలి

## వ్యాక్సిన్‌ను వినియోగించుకున్న హజ్ యాత్రికులు

ఖమ్మం, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర ): హజ్ యాత్రకు వెళ్లే హాజీలు వ్యాక్సిన్ (టీకా)ను తప్పనిసరి అని వ్యాక్సినేషన్ క్యాశీపు విజయవంతంగా ముగిసిందని ఖమ్మం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ పేర్కొన్నారు. ప్రపంచ నలుమూలల నుండి కోట్లాది మంది ప్రజలు ఒకే చోట చేరడం వల్ల అంటువ్యాధుల నివారణ కోసం ఈ టీకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మెనింజైటిస్ ఇన్ఫ్లుయెంజా వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే ప్రమాదం వున్న నేపథ్యంలో యాత్రికుల ఆరోగ్యాన్ని కాపాడటశీ కోసం ఈ వ్యాక్సినేశన్ ఉపయుక్తం కానుందన్నారు. టీకాల రుజువు ఉంటేనే వీసా ప్రాసెసింగ్, సౌదీ అరేబియాలోకి ప్రవేశం ఉంటుందనీ కూడా పేర్కొన్నారు. యాత్రికులు కఠినమైన వాతావరణం, రద్దీలో అనారోగ్యానికి గురికాకుండా, వ్యాధి తీవ్రతను తగ్గించుకోవడానికి ఇది అవసరమవుతుందని చెప్పారు. ఏదైనా అంటువ్యాధులు వేరే వారి ద్వారా ప్రబలకుండా, ఉండేందుకు వ్యాక్సిన్ అవసరమేనని అన్నారు. అనంతరం హజ్ యాత్రకు వెళ్ళే హాజీలు, మున్సిఫ్ టీవీ తో తమ అభిప్రాయాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా పలువురు ప్రభుత్వ వైద్యులు, జిల్లా పభుత్వ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ నరేందర్ క్యాశీపు వివరాలు, సౌకర్యాలు అంశాన్ని వివరించారు

## ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళా

జనగామ, మార్చి26(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్స్) కోసం ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళా మార్చి 30, 2026 (సోమవారం) నాడు నిర్వహించడం జరుగుతుందని ఆహార భద్రత అధికారి సి. హెచ్. వినీల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, రూమ్ నెంబర్: జి2 నందు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్లు పొందడం (లేదా) రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు ఫోన్ నంబర్లు ఆహార భద్రత అధికారి: 7306335795, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్: 9985820544 సంప్రదించగలరని కోరారు.

## ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

**ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**

ఖమ్మం, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర): ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని ఇన్స్పెక్టర్ మోహన్ బాబు అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని మిర్చి మార్కెట్ లో రైతులకు, ట్రకు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

## నగరంలో గేమ్‌పాయింట్ నూతన స్పోర్ట్స్ సెంటర్ ప్రారంభం




హైదరాబాద్, మార్చి 26 (విజన్ ఆంధ్ర) : సాంకేతికతతో కూడిన క్రీడా సేవల సంస్థ 'గేమ్‌పాయింట్' హైదరాబాద్‌లోని కొంపల్లిలో అత్యాధునిక మల్టీ స్పోర్ట్స్ సెంటర్ ను వి.సి.మింట్ ప్రతినిధి ఆదిత్య వూచి, సుచిత్ర అకాడమీ వ్యవస్థాపకుడు ప్రవీణ్ రాజు చేతుల మీదుగా ప్రారంభించినట్లు గేమ్ పాయింట్ వ్యవస్థాపకులు ఆదిత్య రెడ్డి, సిద్ధార్థ్ రెడ్డి లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ప్రొఫెషనల్ స్పోర్ట్స్ సెంటర్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన నెట్‌వర్క్‌ను 13 కేంద్రాలకు పెంచుకునట్లు తెలిపారు. ఇందులో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడలకు అంతర్జాతీయ స్థాయి వసతులు ఉన్నాయని తెలిపారు. చిన్నారులు, పెద్దలకు ప్రొఫెషనల్ ట్రైనింగ్ అందించడమే కాకుండా 'బుక్-అండ్-ప్లే' పద్ధతిలో అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌ను దేశంలోనే అత్యుత్తమ క్రీడా నగరంగా మార్చడమే తమ లక్ష్యమని చెప్పారు.

## నేడు నిధి ఆప్ కె నికట్ కార్యక్రమం

**ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్**

ఖమ్మం, మార్చి - 26 ( విజన్ ఆంధ్ర ): నేడు (శుక్రవారం) జీవి మాల్, గొల్లగూడెం నందు నిధి ఆప్ కె నికట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ , వరంగల్ ప్రాంతీయ కార్యాలయం తమ పరిధిలోని సంస్థల యాజమాన్యం, ఉద్యోగులు, పింఛనుదారుల కోసం నిధి ఆప్ కె నికట్ కార్యక్రమాన్ని ఉ. 9.30 గంటల నుంచి సా. 4.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులకు ఆన్ లైన్ సేవల విధి విధానాలు, కొత్త సంస్థల యజమానుల పరిచయాలు, విధి విధానాలు, సంస్థల యజమానులకు ఆన్ లైన్ సేవల విధి విధానములు, పెన్షనర్లకు వారి సమస్యలు, జీవన ప్రమాణ సేవలు, పీఎం వికసిత భారత్ రోజ్ గార్ యోజన పై అవగాహన చేపట్టుట జరుగుతుందని ఆ ప్రకటనలో పీఎఫ్ ప్రాంతీయ కమీషనర్ పేర్కొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

## - రోగులకు సమయానుగుణంగా వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



బచ్చన్నపేట,మార్చి26(విజన్ ఆంధ్ర); గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది రిజిస్టర్, ఓపి రిజిస్టర్, పిల్లల వార్డు, ఇన్ పెషేంట్ వార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు. ఓపీ ద్వారా ప్రతి రోజు ఎంత మంది వైద్యం పొందుతున్నారు? అలాగే ఎంత మంది గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు జరిగాయి? అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీల ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, అందుకు తగ్గట్లుగా వైద్యాధికారులు, ఆశాలు పని చేయాలన్నారు. ఇన్ పెషేంట్ వార్డులోకి వెళ్లి రోగులతో మాట్లాడారు. ఏ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్నారు? అని కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఆసుపత్రి లోపల, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించాలని, చెట్లను సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు

## కాలేజీల ఆస్తి పన్ను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 26 (విజన్ ఆంధ్ర): మహబూబ్ నగర్ పట్టణంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మున్సిపల్ కమిషనర్‌తో కలిసి చైతన్య జూనియర్ కాలేజ్, జలజం జూనియర్ కాలేజీలో ఆస్తి పన్ను వసూళ్లను పరిశీలించారు. బకాయి పన్నులను తక్షణమే చెల్లించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బాలసదన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 26,(విజన్ ఆంధ్ర): బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మట్టి మాఫియా పై పక్కా నిఘా


### -సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించిన తహసీల్దార్




కల్లూరు, మార్చి 26(విజన్ ఆంధ్ర ): మండలంలో విచ్చలవిడిగా తోలుతున్న మట్టి తోలకాలపై సోషల్ మీడియాలో వచ్చిన కథనంపై స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు ఎట్టకేలకు స్పందించారు. అక్రమంగా మట్టి తోలుతున్న వారు తనకు ముడుపులు ముట్ట చెబుతున్నారని వస్తున్న ఆరోపణలు అవాస్తమని అన్నారు, కొంతమంది మట్టి మాఫియా అధికారులకి తెలియకుండా అర్ధరాత్రి వేళలో అక్రమంగా మట్టి తోలడమే కాకుండా అధికారులకు డబ్బులు ముట్ట చెబుతున్నామని అందులో భాగంగా తనపై కూడా అసత్య ప్రసారాలు చేస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న మట్టి మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తన విధి నిర్వహణలో భాగంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధుల్లో ఉంటామని ఆ సమయాల్లో ఎవరైనా అక్రమంగా మట్టి తోలిన అనుమతులు లేకుండా రోడ్లపై తిరిగిన టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. విధుల అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి అక్రమార్కుల ఆట కట్టిస్తామని అన్నారు. ఎవరైనా రెవెన్యూ అధికారులకు, సంబంధిత అధికారులకు డబ్బులు ఇస్తున్నామని చెప్పితే సరైన ఆధారాలతో సమాచారం ఇచ్చి అధికారులకు సహకరించగలరని తహసీల్దార్ కోరారు.

## కరీంనగర్ డిఎస్ఓపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ఐలయ్య..

### సానుకూలంగా స్పందించిన కమిషనర్



విజన్ ఆంధ్ర (కరీంనగర్ మార్చ్ 26) :కరీంనగర్ జిల్లా సివిల్ సప్లై అధికారిపై ఓ రైస్ మిల్ యజమాని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ఆముదాల పల్లి లో గల శ్రీ రాజరాజేశ్వర మోడరన్ రైస్ మిల్ యజమాని చల్ల ఐలయ్య మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు బడా బాబులకు వత్తాసు పలుకుతూ, బడా రైస్ మిల్ యజమానులు అందించే మామూళ్ల మత్తులో ఉండి, చిన్న మిల్లుల యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, నిబంధనలకు విరుద్ధంగా బడా రైస్ మిల్ యజమానులు అందించే నజరానా మత్తులో ఉండి నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వానికి వందలాది ఎస్కేల ధాన్యం, బియ్యం బకాయి ఉన్న, మిల్లులకు 2025-2026 సంవత్సరము యాసంగి పంట వరి ధాన్యము, దిగుమతి కోసం ప్రభుత్వానికి నివేదికలు తయారు చేస్తున్నాడని, బడా రైస్ మిల్లు యజమానులకు, వత్తాసు పలుకుతు నిబంధనలకు విరుద్ధంగా నివేదికలు తయారు చేస్తున్నాడని కరీంనగర్ జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు పై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా కమిషనర్ సానుకూలంగా స్పందించి శాఖ పరంగా విచారణ చేసి తగిన చర్యలు తీసుకొని, శాఖ పరంగా చిన్న మిల్లు యజమానులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఐలయ్య తెలిపారు.

## నేడు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



జనగామ, మార్చి26(విజన్ ఆంధ్ర): జనగామ పట్టణంలోని వికాస్ నగర్ సాయిబాబా దేవాలయము నందు నేడు ఉదయం 10-30 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని తీర్థప్రసాదములు స్వీకరించగలరు అని నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించబడును కావున భక్తులు స్వామివారి కళ్యాణమును తిలకించగలరు అని తెలిపారు.

# వ్యవసాయాన్ని కాపాడండి... దేశాన్ని రక్షించండి

ఖమ్మం బ్యూరో మార్చ్ 26 (విజన్ ఆంధ్ర): ఈరోజు ఖమ్మంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎఐకెఎంఎస్) జాతీయ కమిటీ విలేకరుల సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు వేములపల్లి వెంకట్రామయ్య, అశీష్ మిట్టల్, జాతీయ నాయకులు రబీందర్ సింగ్ పాటియాలా(పంజాబ్) పాల్గొని మాట్లాడారు. అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) కేంద్ర కార్యనిర్వాహకవర్గ సమావేశం మార్చి 25, 26 రెండు రోజులు ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశంలో "వ్యవసాయాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి" అనే నినాదంతో వ్యవసాయక విప్లవానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు నెలలో ఖమ్మంలో జరుగు అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విదేశీ సంస్థలతో సహా కార్పొరేట్ లాభాలను పెంచుకోవడానికి రైతాంగాన్ని, వారి జీవనాధారాలను కేవలం అనుబంధాలుగా, వనరులుగా మార్చి, బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీవ్రతరం చేస్తున్న దాడులపై ఈ సమావేశంలో సవివరంగా చర్చించడం జరిగింది. జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకువస్తున్న వీబీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకించి తీర్మానాలను ఆమోదించింది. గ్రామ సభలు ఉద్యోగాలను నిర్ణయించి, కేంద్రం చెల్లింపులు చేసే పాత డిమాండ్ ఆధారిత చట్టానికి భిన్నంగా, ఈ కొత్త పథకం ఎటువంటి ప్రభావవంతమైన హామీ లేకుండా సరఫరా ఆధారిత ఉపాధి పథకంగా దీనిని అభివర్ణించింది. జల్ జీవన్ పథకాలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణం వంటి కార్పొరేట్ సంస్థలకు ఆసక్తి ఉన్న గ్రామీణ పనులతో సహా, వి బి రామ్ జీ పథకం కేంద్ర పనుల కేటాయింపుపై ఆధారపడి ఉంటుంది. ఇది గత ఉపాధి హామీ పథకానికి అనుగుణంగా వేతనాలను ఉంచింది, అవి మార్కెట్ రేట్లలో సగం కంటే తక్కువగా ఉన్నాయి. ఇది 125 రోజుల గ్యారెంటీ ఇస్తున్నట్లు చెబుతోంది. కానీ అది రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ఇది కేంద్ర కేటాయింపులను కూడా గతంలోని 90% నుండి 60%కి తగ్గించింది. డిసెంబర్ 9, 2021న ఎస్‌కేఎం కు ఇచ్చిన హామీకి అనుగుణంగా కొత్త విద్యుత్ బిల్లు 2025ను ఉపసంహరించుకోవాలని సీఈసీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ బిల్లు అన్ని క్రాస్ సబ్సిడీలను రద్దు చేసి, నిరుపేద వర్గాలను పూర్తి వాణిజ్య ధరలకు గురిచేస్తున్నది. అంతేకాకుండా, స్మార్ట్ ప్రీ-పెయిడ్ మీటర్లను కూడా పెడతారు. దీనిని రైతాంగం వ్యతిరేకిస్తోంది. వినియోగదారులందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్ మంజూరు చేయాలని, సాగునీటికి ఉచిత విద్యుత్ అందించాలని, ధనికుల నుండి నష్టాలను వసూలు చేయాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. విద్యుత్ అనేది మానవునికి అత్యవసరం. కంపెనీల లాభాపేక్ష కోసం వారిని చీకట్లోకి నెట్టలేరు. ఈ సమావేశం కొత్త విత్తన బిల్లు 2025ను కూడా వ్యతిరేకించింది.




ఈ బిల్లు హానికరమైన జీఎం విత్తనాలతో సహా, పరీక్షించని విదేశీ విత్తనాలు, ఉచిత దిగుమతులను అనుమతిస్తుందని, విత్తనాలను స్వేచ్ఛగా అనుమతిస్తుందనీ. బ్లాక్ మార్కెటింగ్‌పై ఉన్న నిషేధాన్ని తొలగిస్తుందని వివరించింది. ప్రపంచ విత్తన మార్కెట్‌లో 90 శాతాన్ని కేవలం 6 ప్రధాన విత్తన కంపెనీలు నియంత్రిస్తున్నాయి. భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు అత్యంత ప్రమాదకరమైనవి. మోదీ ప్రభుత్వం, ట్రంప్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద అవగాహన మరియు ఆ ఒప్పందాన్ని రైతు అనుకూలమైనదిగా చూపించే ప్రయత్నం, అమెరికా ప్రయోజనాల ముందు మోదీ ప్రభుత్వం దాసోహం అవుతోందని స్పష్టం చేస్తున్నాయని, ఇది భారత వ్యవసాయ 'స్వయం' అభివృద్ధిని నిలుపుకోవడాన్ని దెబ్బతీస్తుందని సీఈసీ కూడా భావించింది. సోయాబీన్, మొక్కజొన్న, పత్తి, ఇథనాల్, డిస్టిల్డ్ డ్రైడ్ గ్రెయిన్స్, కోడి మాంసం, పాలు మరియు పాల ఉత్పత్తులు, ఆపిల్స్‌తో సహా పండ్లు మరియు ఇతర వస్తువుల ఎగుమతులను విస్తరించడానికి ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో, దిగుమతి సుంకాలను సగటున 37% నుండి సున్నాకు తగ్గించడం మరియు గతంలో ఉన్న 2.5%కి బదులుగా 18% ఎగుమతి సుంకాన్ని విధించడాన్ని ఆమోదించారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర , రుణమాఫీ సమస్యలపై పెండింగ్‌లో ఉన్న పోరాట డిమాండ్లతో పాటు, ఈ విధాన మార్పులకు వ్యతిరేకంగా జరుగుతున్న విధానాలపై అఖిల భారత ఉద్యమాన్ని కూడా విస్తరిస్తామని సీఈసీ. విశ్వాసాన్ని ప్రకటిస్తున్నది. ఈ చర్య సంయుక్త కిసాన్ మోర్చా లోని ఇతర శక్తుల సమన్వయంతో తీసుకోబడినది. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం దాదాపు రూ. 2 లక్షల కోట్ల విలువైన కార్పొరేట్ రుణాలను మాఫీ చేస్తూ, రైతులను అధిక మరియు పెరుగుతున్న ధరలకు గురిచేస్తోంది. దీనికి తోడు, బీజేపీ నాయకుడు మోదీ వాగ్దానం చేసిన మరియు వారు ఎన్నికలు నిర్వహించే రాష్ట్రాలలో బోనస్‌గా అమలు చేసే ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ ఫార్ములా ప్రకారం కొనుగోళ్లకు హామీ కూడా ఇవ్వడం లేదు. భారీ స్థాయిలో భూసేకరణ, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు మళ్లించడం వంటి అంశాలను కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. కరోనా సమయంలో స్పష్టమైనట్లుగా, భారతదేశంలోని ప్రజల మనుగడకు వ్యవసాయమే అతిపెద్ద రక్షణగాకవచంగావుంది.

ప్రపంచ పోలీసుగా వివరిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం, ట్రంప్ ఆధ్వర్యాన యూదు దురహంకార ఇజ్రాయిల్, నేతన్యాహూ కలసి ఇరాన్ పై సాగిస్తున్న అత్యంత దుర్మార్గమైన యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నది. యుద్ధం వల్ల ఇప్పటికే భారత వ్యవసాయ రంగంతో సహా దేశంలోను, ప్రపంచంలోను ఆర్థిక వ్యవస్థలు ధరలు పెరిగి అతలాకుతలం అవుతున్నాయి. ప్రపంచ శాంతిని నెలకొల్పటానికి మన సరిహద్దుల వరకు వచ్చిన అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని ఖండించి ఆపాలని కోరుతూ ప్రకటనలు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. ఖమ్మం పట్టణంలో భూదాన్ భూమిలో ఇండ్లు నిర్మించుకొని గత పది సంవత్సరాలకు పైగా నివాసం ఉంటున్న వారిపై బుల్డోజర్లను పంపి వారి ఇళ్ళను నేలమట్టం చేయటాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ చర్య చట్ట వ్యతిరేకమని హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులు కూడా రుజువు చేస్తున్నాయి. రాష్ట్రంలోని పేదల పంపిణీ కోసం నిర్దేశించిన భూదాన భూములను అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలుగా కానీ, వ్యవసాయ భూములుగా కానీ వెంటనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ ఉద్యమానికి, అలాగే కార్పొరేట్ ఆక్రమణల నుండి తమ భూములను, అటవీ సంపదను కాపాడుకోవడానికి గిరిజనులు మరియు ఇతర అటవీ నివాసులు చేస్తున్న పోరాటాలకు బలమైన ఊపునివ్వడానికి; అటవీ హక్కుల చట్టం మరియు పర్యావరణ, అటవీ భద్రతా చట్టం లను సక్రమంగా అమలు చేయడానికి; గిరిజనలు, రైతులపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా బలమైన అఖిలభారత పోరాటాన్ని నిర్మించడానికి "వ్యవసాయాన్ని, కాపాడండి దేశాన్ని రక్షించండి" అనే కేంద్ర నినాదంతో 2026 సెప్టెంబర్ 28 29 మరియు 30 తేదీలలో ఖమ్మంలో జరగనున్న తన నాలుగవ అఖిలభారత మహాసభ కోసం సన్నాహాలను ప్రారంభించాలని సి ఈ సి నిర్ణయించింది. ఈ సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సుశాంత్ ఝా(పశ్చిమ బెంగాల్), రాంబిక్స్ (బీహార్), నిర్భయ సింగ్ (పంజాబ్), బాలచంద్ర సడంగి (ఒరిస్సా), దుర్గాప్రసాద్ (ఆంధ్రప్రదేశ్) జితేందర్ సింగ్ (పంజాబ్), హీరాలాల్ (ఉత్తరప్రదేశ్), చిట్టిపాటి వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రదేశ్), వి కోటేశ్వరరావు (తెలంగాణ), ఎం బిక్షపతి (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు), మండల వెంకన్న (తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ధరంపాల్ సింగ్ (ఉత్తరప్రదేశ్), శంభు ప్రసాద్ (బీహార్), ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




జన్నారం, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర) : మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపరిధికి చెందిన అక్కపెల్లిగూడ లోని మండల పరిషత్ ప్రైమరీ ఆంగ్ల మధ్యమ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను బుధవారం రోజున ఘనం గా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధి కారి యాదయ్య హాజరై ఆయన మాట్లాడుతూ వి ద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందిం చటంలో ఈ పాఠశాల ముందుందని గురుకులంలో 22 మంది విద్యార్థులు సీట్లు సాధించడమే దానికి నిదర్శనం అని ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీని వాస్ తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినం దించి సీట్లు పొందిన విద్యార్థులను వారి తల్లి దం డ్రులను సన్మానించారు. అనంతరం వందేమాతరం ఫౌండేషన్ సిఇఓ రవీందర్ మాట్లాడుతూ విద్యా ర్థులను అన్ని రంగాలలో సమాజానికి విలు వలు పెంచే దిశగా తీర్చిదిద్దడంలో ఈ పాఠశాల ముం దుందని ప్రభుత్వ బడులను బ్రతికించాలని విద్యా ర్థుల తల్లిదండ్రులను గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పొన్కల్, జన్నారం గ్రామాల సర్పం చులు జక్కు సుష్మ భూమేష్, అజ్మీరా కళావతి నందునాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ము జాఫర్ అలీ, ఎంఇఓ విజయ్ కుమార్, ఎం భరత్, ఏ సత్యనారాయణమూర్తి చౌదరి, విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయ సంఘా ల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తు లు పాల్గొన్నారు.

## కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేశాం....


### గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేస్తాం



కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 26,. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో, ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ,వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా , తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున డివిజన్లోని గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె ,పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగిరిందని, కార్పొరేటర్ గా సత్యనారాయణ రెడ్డి ఘన విజయం సాధించి,డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు ,అగ్రరాజ్యాలు యుద్దాలతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం ,ప్రజల సంక్షేమం , అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు. కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉం టాయని,ఆయా పార్టీ లు ,మనం బాగుంటే చాలు, మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్ధం తో నే నేటికీ రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని , కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే , గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీమేయర్:వై. సునీల్ రావు,వెస్ట్ జోన్ అధ్యక్షులుజాడి బాల్ రెడ్డి, అధికార ప్రతినిధి: ఊగేల సుధాకర్ పటేల్, నాయకులుగుజ్జ శ్రీనివాస్, డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి, కుటాడి శ్రీనివాస్, విష్ణు వర్ధన్, ప్రశాంత్, స్వామి, ఆంజనేయులు, గంగసాని మునీన్దర్, దాసరి రాజి రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి సిపిఐ పార్టీని ఆదరించండి

### సి హెచ్. రాజారెడ్డి,మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి




జనగామ,మార్చి 26(విజన్ ఆంధ్ర): నేడు ఉన్న అస్థిర రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ పెరగడం ఎంతో అవసరమని, అన్ని వర్గాల ప్రజలు ఆశిస్తున్న ఈ సమయంలో, ఏప్రిల్ 1వ తేదీ నుండి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం తో మీ ముందుకు వస్తున్నారని, వారిని ఆదరించి ఆశీర్వదించి మీ మద్దతు తెలుపాలని, సిపిఐ జిల్లా కార్యదర్శి, జనగామ మాజీ శాసనసభ్యులు, సిహెచ్ రాజారెడ్డి వ్యాపార ఉద్యోగ మేధావి అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం జనగామ సిపిఐ జిల్లా కార్యాలయం గబ్బెట్ట గోపాల్ రెడ్డి భవన్ లో చొప్పరి సోమయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం దేశములోని కార్మిక వర్గం రైతులపై కక్షగట్టి తీవ్ర ఆర్థిక భారాన్ని,నిర్బంధాన్ని మోపుతున్నప్పుడు వారికి వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నప్పుడు, రైతు కూలీలు తీవ్ర ఆందోళనలో భయభ్రాంతులకు గురి కావడం , మరోవైపు నేటికీ ఈ రాష్ట్రంలో దేశంలో పేదలకు ఇల్లు లేకపోవడం సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందకపోవడం,యువజన విద్యార్థులలో నిరాశ నిస్పృహ ఏర్పడడం, ఈ సందర్భంలో పేద ప్రజలు శ్రమజీవులకు అండగా ఉండే కమ్యూనిస్టు పార్టీ బలపడడం ఎంతో తక్షణ అవసరమని ప్రజలు భావిస్తున్న తరుణంలో సిపిఐ పార్టీ బలపడడానికి ఆర్థికంగా ఎంతో అవసరం ఉన్నందున మా కార్యకర్తలు తమ దగ్గరకు వస్తున్నారు కాబట్టి తమరు ఆర్థికంగా సహకరించి ఆదుకోవాలని, మా ఉద్యమాలకు మీ మద్దతు ఎంతో అవసరమని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్, రావుల సదానందం, జిల్లా నాయకులు సముద్రాల రాజు, మాలోతు సీతారాం నాయక్, పిట్టల కుమార్, చామకూర యాకూబ్, పందుగ నిర్మల, తేజావత్ విజయ, కందుకూరి మల్లేశం, పసుల డానియల్, గోల్కొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం

### దరిపల్లి చంద్రం శ్రమ శక్తి అవార్డు కు అర్హుడు..

### రాష్ట్ర భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 26: సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన ఒక సామాన్య కుటుంబం నుంచి తాపీ మేస్త్రిగా పని చేసి అంచలంచలుగా ఎదిగి 2004లో భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకుని 2006లో భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని 10మంది సభ్యులతో కలిసి రిజిస్ట్రేషన్ చేశారు. రీ. నం.ఎ.81, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం, ఆయన 1996 చట్టం గురించి పలు పోరాటాలు, రాస్తారోకోలు, చేస్తూ కార్మికుల కోసం పక్షాన పోరాట పటిమ కనపరిచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో కార్మికుల కోసం పోరాటం కొనసాగించారు. 2021 లో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగాఎన్నుకోబడ్డారు. 29 సంవత్సరాలుగా కార్మికుల కోసం పోరాటాలు ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఆలాంటి వ్యక్తికి శ్రమ శక్తి అవార్డు ను దరిపల్లి చంద్రం కు అందజేయాలని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు కోరుతున్నారు...

## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం

### వైరా ఏసీపీ సారంగపాణి



వైరా, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర): డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.. వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైరా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ను ముందే గుర్తిస్తే నివారణ సులభం

**- సుమారు 300ల మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు**

**- ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం**



సూర్యాపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర): క్యాన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే నివారణ సులభమని అలా గుర్తించేందుకు వీలుగా కీ.శే.కొంగరి భవాని, ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత కొల్లు మధుసూదన్ రావు, కొంగర భవాని ట్రస్టు చైర్మన్ కొంగర రామచంద్రరావులు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఎంఎస్ఆర్ కిడ్జ్ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో క్యాన్సర్ అనేది ప్రతి ఒక్కరిలో ప్రమాదకరంగా మారిందని దీన్ని త్వరగా గుర్తించకపోవడం, చివరి దశల్లో గుర్తించడంతో రోగ నిరోధక శక్తి తగ్గి చికిత్స చేసినా ప్రయోజనం లేకుండా ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే చికిత్స సులభమై ప్రాణాపాయం నుంచి భయటపడవచ్చన్నారు. అలాంటి క్యాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి హెచ్ ఓడి క్రిష్ణప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ కు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనుమానస్పదమైన గడ్డలు, మానని పుండు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ లక్షణాలు త్వరగా కనిపించవని ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుంటే ముందుగా క్యాన్సర్ ను గుర్తిస్తే తక్కువ ఖర్చుతో చికిత్స పొంది ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 200ల మందితో పాటు మరో 100మందికి మొత్తం 300ల మంది వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాసరావు, చేతన ఫౌండేషన్ చైర్మన్ సీతారామయ్య, డాక్టర్లు రవిశంకర్, శైలజ, మాన్విత, రేడియాలజిస్ట్ ప్రభాకర్,నర్సింగ్,టెక్నీషియన్ సిబ్బందితో పాటు సూర్యాపేట చందన నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాలపై ప్రెస్ అని వేసుకునే నకిలీ జర్నలిస్టులపై రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన మార్గదర్శకాలు జారి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 26: నకిలీ మీడియా గుర్తింపులను అరికట్టడం, నిజమైన జర్నలిజం విశ్వసనీయతను కాపాడటం లక్ష్యంగా, గుర్తింపు పొందిన జర్నలిస్టులు మాత్రమే వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను ఉపయోగించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినమైనమార్గదర్శకాలను జారీ చేసింది.స్టిక్కర్ నియమం గుర్తింపు పొందిన జర్నలిస్టులకు మాత్రమే వర్తిస్తుంది. నకిలీ పత్రికా గుర్తింపును దుర్వినియోగం చేస్తే జరిమానా మరియు వాహనజప్తువిధించబడుతుంది.తెలంగాణ ప్రభుత్వం మీడియా ధృవీకరణను మరింత కఠినతరంచేసింది.వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లపై తెలంగాణ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది.నకిలీ మీడియా గుర్తింపులను అరికట్టడం, నిజమైన జర్నలిజం విశ్వసనీయతనుకాపాడటం లక్ష్యంగా, గుర్తింపు పొందిన జర్నలిస్టులు మాత్రమే వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను ఉపయోగించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినమైనమార్గదర్శకాలను జారీ చేసింది.వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లపై తెలంగాణ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది.ప్రెస్ స్టిక్కర్ నియమం గుర్తింపు పొందిన జర్నలిస్టులకు మాత్రమే వర్తిస్తుంది.నకిలీ పత్రికా గుర్తింపును దుర్వినియోగం చేస్తే జరిమానా మరియు వాహనజప్తువిధించబడుతుంది.తెలంగాణ ప్రభుత్వం మీడియా ధృవీకరణను మరింత కఠినతరం చేసింది.పత్రికా గుర్తింపు దుర్వినియోగం పెరగడాన్ని అరికట్టేందుకు, వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ల వాడకంపై తెలంగాణ ప్రభుత్వం కఠినమైన నిబంధనలు జారీ చేసి గట్టి చర్య తీసుకుంది. ఈ కొత్త నిర్ణయంప్రకారం,అధికారికంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ అక్రిడిటేషన్ కార్డులు ఉన్నజర్నలిస్టులకు మాత్రమే తమవాహనాలపై ప్రెస్స్టిక్కర్లను ప్రదర్శించడానికి అనుమతి ఉంటుంది. కొందరువ్యక్తులు జర్నలిస్టులుగా నటిస్తూ, ప్రత్యేక హక్కులు పొందేందుకు అనధికారిక పత్రికా లోగోలను ఉపయోగిస్తున్నారనే ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఇలాంటి దుర్వినియోగం బహిరంగ ప్రదేశాలలో గందర గోళాన్ని సృష్టించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నిజమైన మీడియా నిపుణులవిశ్వసనీయతను కూడా దెబ్బతీసిందని అధికారులు తెలిపారు.సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ ప్రకారం, కేవలం మీడియా సంస్థ గుర్తింపు కార్డు కలిగి ఉండటం ఇకపై చెల్లుబాటు కాదు. ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు ఉన్న జర్నలిస్టులు మాత్రమే ప్రెస్ మార్కింగ్‌లను చట్టబద్ధంగా ఉపయోగించగలరు. ఈ నియమాన్ని ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించవచ్చు, మరియు అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకునే అధికారంకూడాఅధికారులకు ఉంది.అధికారిక అనుమతి లేకుండా వాహనాలపై 'ప్రెస్', పోలీస్','గవర్నమెంట్' వంటిపదాలను ఉపయోగించడాన్ని కేంద్ర మోటారువాహనాల చట్టం ఖచ్చితంగా నిషేధిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ట్రాఫిక్, పోలీస్ శాఖల ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనను ఏకరీతిగా అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలకు శుభాకాంక్షలు తెలిపిన ఫోటో వీడియో జర్నలిస్ట్ సొసైటీ సభ్యులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకం అనంతరం, ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో ఫోటో అండ్ వీడియో జర్నలిస్ట్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోపరాపు శ్యామ్ కుమార్, అధ్యక్షులు సంపేట సుధాకర్, కార్యదర్శి బొల్లా అమర్ మరియు కార్యవర్గ సభ్యులు బొడిగె శ్రీను తోట తిరుమల్ చేతి శ్రీనివాస్ నామాని రమేష్ లు పాల్గొన్నారు.

# మంత్రినిధులు తీసుకొచ్చి పల్లె సీమలు అభివృద్ధి చేస్తాం



ఊట్కూర్, మార్చి 26 ( విజన్ ఆంధ్ర): రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో నిధులు తీసుకొచ్చి పల్లె సీమలు అభివృద్ధి చేస్తామని ఊట్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. యగ్నేశ్వర్ రెడ్డి, అమీన్ పూర్ సర్పంచ్ టప్ప నాగేష్ అన్నారు. గురువారం నారాయణపేటజిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని ఆమీన్ పూర్ కుర్వవీధిలోగ్రామపంచాయతీ నిధులురూ.5 లక్షలతో సిసి రోడ్డు పనులుప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందనిఅన్నారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను అధికారులు ప్రజా ప్రతినిధులు స్వయంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికినాందిపలికిందని అన్నారు. ప్రభుత్వం పేదల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తుందనిఅన్నారు. ఉచిత బస్సు, రైతురుణమాఫీ, మహిళలకు రుణాలు రైతుభరోసా, తెల్ల రేషన్ కార్డులు వంటి ఎన్నో పథకాలుప్రవేశపెట్టిందనిఅన్నారు. ఎన్నికలముందుప్రజలకుఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరించేందుకుకృషి చేస్తామన్నారు. గత 30 ఏళ్లుగా కుర్వ వీధిలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతుండగా గుర్తించి సీసీ రోడ్డు డ్రైనేజీలు బోరు మోటర్ వేయించామనిఅన్నారు. ప్రజలు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేసవి కాలంలో విద్యుత్ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకుసాగుతామనిఅన్నారు.కుర్వ వీధిలో సిసి రోడ్డు ఏర్పాటు చేయడంతో సర్పంచ్ నాగేష్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పగిడిమర్రి సర్పంచ్ జాఫర్, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ యశోదమ్మ, మాజీ ఎంపీటీసీ అనితశేఖర్ రెడ్డి, మాదాసి కుర్వ సంఘం తాలూకా అధ్యక్షులు అంజప్ప,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీ

**నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి**



నారాయణపేట మార్చ్ 26 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ జాజాపూర్ స్కూల్లో విడత రోడ్డు భద్రతఅవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చిన్నప్పటినుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఎస్ఐ గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి ముఖ్యమైన రోడ్డు భద్రత నియమాలను వివరించారు. చిన్న వయసులోనే ఈ నియమాలు అలవర్చుకుంటే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని వారు పేర్కొన్నారు. వ్యాసరచన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తమ మాటల్లో వివరించారు. పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి అవార్డులు ప్రధానం చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజ భద్రతకు దోహదపడతాయని తెలిపారు.ూాతీతీఙజవూాశ్రీఙజవ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రయాణాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు పరిష్కరించే కౌన్సిలర్ కు ఘన సన్మానం



నారాయణపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కాకర్ల నారాయణమ్మకు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ,మాజీ కౌన్సిలర్ జ్యోతి రాజు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే కాకర్ల అమ్మకు సన్మానించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆమె అన్నారు 2015 లో తోటి కౌన్సిలర్ గా గెలుపొందడం జరిగిందని ఆమె గుర్తు చేశారు తదనంతరం 2023లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా పనిచేస్తున్న సమయంలో కాకర్ల నారాయణమ్మ వ్యవసాయ డైరెక్టర్ గా పని చేశారని ఆమె గుర్తు చేశారు అనంతరం 2026 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు నుండి కాకర్ల నారాయణమ్మ పోటీ చేసి ఘన విజయం సాధించారని ఆమె అన్నారు దీంతో కాకర్ల నారాయణమ్మ రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆమె మనస్ఫూర్తిగా కోరారు ఈ సందర్భంగా కాకర్ల నారాయణమ్మ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా తాను ఎప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళతానని ఆమె అన్నారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వాటిని శక్తివంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు అంతేకాకుండా వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత వార్డులో గుంతలమైన రోడ్డును మట్టి వేసి రోడ్డును బాగు చేయించాను అని వార్డు ప్రజలు నా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించాలని ఆమె గుర్తు చేశారు అంతేకాకుండా వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ముసటి రాజు వెంకటేష్ శేఖర్ రాజు ఆనంద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# ధర్మభిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**- ధర్మభిక్షం కాంస్య విగ్రహాన్ని మినీ ట్యాంక్ బండ్ పై పెట్టాలి**

**- నికార్సైన కమ్యూనిస్టు యోధుడు ధర్మభిక్షంకు ఘనంగా నివాళులు**



సూర్యాపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, నికార్సైన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. కామ్రేడ్ ధర్మభిక్షం 15వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ధర్మభిక్షం చౌక్లో ఆయన విగ్రహానికి పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మభిక్షం జీవితం సమాజానికి ఎంతో ఆదర్శమైందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేదల కళ్లల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఆనాడు చదువుకునే పేద విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్లను ఏర్పాటు చేశారని ఆ హాస్టళ్ళలో చదువుకున్న ఎంతోమంది నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. నికార్సైన కమ్యూనిస్టు నాయకుడిగా చట్ట సభలనే ఉద్యమ వేదికగా చేసుకొని అనేక సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని అలాంటి నాయకుడే ధర్మభిక్షం అన్నారు. మహానుబావులను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన చూపిన బాటలో యువత నడువాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై ధర్మబిక్షం విగ్రహాన్ని పెట్టడంతో పాటు గతంలో చెప్పినట్లు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ధర్మబిక్షం పేరు పెట్టాలని అదే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫిఉల్లా, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దేగల జనార్ధన్, బైరు వెంకన్న, బైరు శైలేందర్, ట్రైసన్ శ్రీను పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు

**- 26వ వార్డులో ఉచిత వైద్య శిబిరం**

**- బిజెపి, షుగర్ పరీక్షలు, తగు సూచనలు**

**- వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్ ముదిరాజ్**




వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ) : ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని 26వ వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్ ముదిరాజ్ అన్నారు. ఆరోగ్యాన్ని క్షీణింప చేసే ప్రమాదకరం వ్యాధులు బీపీ షుగర్లు అని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 26వ వార్డులో వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్ ముదిరాజ్ ఉచిత వైద్య శిబిరాన్ని 29వ వార్డు కౌన్సిలర్ కాపు శశిరేఖ మధుకర్ తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సవ్యసాచి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కొనసాగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్లు మాట్లాడుతూ అన్ని వ్యాధులకు బిపి షుగర్ లు కారణం అవుతున్నాయని అన్నారు. వార్డు ప్రజలు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించేందుకు బిపి షుగర్ వ్యాధులను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని వారు హితవు పలికారు. వార్డు ప్రజలు బిపి షుగర్ లెవెల్స్ ను పరీక్షించుకునేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని డం అభినందనీయమని వారు స్పష్టం చేశారు. సమయానికి తగు పౌష్టికాహారం, సరైన మందులు వైద్యుల సూచన మేరకు వాడితే బిపి షుగర్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంటాయని వారు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 26వ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి, ఏఎన్ఎం సరిత, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గాండ్ల మల్లికార్జున్ బాధితులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్లే వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్లే వారికి అన్ని రకముల సదుపాయాలు కల్పిస్తున్నట్లు అందులో భాగంగా హాజ్ వెళ్లే వారందరికీ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అన్ని రకములైన వైద్య పరీక్షలు నిర్వహించడం అలాగే అవసరమైన వ్యాక్సిన్లను ఇప్పించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హజ్ .కమిటీ చైర్మన్ కుష్రూపాషా పేర్కొన్నారు.ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,ఎంజీఎం హాస్పిటల్ మరియు జిల్లా హజ్ కమిటీ ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్ వరంగల్ లో నిర్వహించినటువంటి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రకు వెళ్లేవారు ఆరోగ్యపరమైనటువంటి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్స్ ఇచ్చిన సలహాలు తప్పకుండా పాటించాలన్నారు. ఎంజీఎం సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి మరియు డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య యాత్రికులకు అవసరమైన అన్ని ఆరోగ్య సలహాలను వివరించడం జరిగింది. ఈరోజు (.53 ) మందికి అవసరమైన వ్యాక్సిన్లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి ,డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్యజిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ అనీస్ సిద్ధికి, ఎండీ .నజీముద్దీన్,జిలానీ, ఇన్చార్జి ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ ,డాక్టర్ నాగరాణి ,డాక్టర్ రెహమాన్ ,డాక్టర్ రుబీనా అఫ్రోజ్ జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, జునేది,ఏ రమేష్ ,శిరీష ప్రవీణ్ ,రెహమాన్ ,జమాలుదీన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..



సూర్యాపేట మార్చి 26:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ దేవాలయంలో ప్రత్యేకత ఏమిటంటే ఆలయం కట్టిన రోజు నుండి ప్రతి సంవత్సరం అష్టమి రోజున అమ్మవారి జన్మ తిది రోజున సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాన్ని పలు పుష్పాలతో చక్కగా అలంకరించారు. మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవమూర్తులను ఆసీనులు చేసి అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణాన్ని మధ్యాహ్నం 11:47 ని.లకు. నిర్వహించగా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు .ఈ కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రెంటల సతీష్ శర్మ, దుర్గాప్రసాద్, నిర్వహించారు.అనంతరం భక్తులకు కళ్యాణ అక్షతలను, తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనంతుల గణేష్ రామలింగయ్య, అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, మేనేజ్మెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలకు లోబడి నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా సి సి రోడ్లు, అంగన్వాడీ బిల్డింగ్స్, ఎస్ ఎస్ జి భవన నిర్మాణ పనులు, స్కూల్ కాంపౌండ్ వాల్ పనులపై దృష్టి సారించి 100% పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గురువారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఎం పి డి ఓ , ఎం పి ఓ లు , ఏ ఇ, డి ఇ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,జిల్లా లో సి సి రోడ్లు, ఎస్ ఎస్ జి బిల్డింగ్స్ , స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, అంగన్వాడీ భవనాలు గ్రౌండింగ్ అయిన వాటిని 100% పూర్తి చేసి ఎం బి రికార్డ్ పూర్తి చేయాలనీ, కాంపౌండ్ వాల్ పెయింటింగ్, ఎస్ ఎచ్ జి బిల్డింగ్స్, అంగన్వాడీ బిల్డింగ్స్ రూఫ్, స్లాబ్ లెవల్లో ఉన్నవాటిని వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఇంతకుముందే మంజూరైన పనులను వెంటనే పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలన్నారు. ఇప్పటికే మంజూరైన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ముందే మంజురైన పనులు పూర్తి చేయాలనీ, ఎక్కెడెక్కడ గ్రౌండ్ కాలేని చోట తప్పని సరిగా పనులు గ్రౌన్డింగ్ అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు అంగన్ వాడి, గ్రామ పంచాయతి బిల్డింగ్ , ఎస్ ఎచ్ బిల్డింగ్ పనులపై దృష్టి సారించి పూర్తి చేసి ఎం బి రికార్డ్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అదేవిదంగా గ్రామాలలో ఇంటి పన్ను పై దృష్టిసారించి వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలనీ ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా మంజురైనా పనులు ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హార్ష్ చౌదరి,జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,పంచాయతి రాజ్ ఇ ఇ ఉమేష్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 26: కూకట్ పల్లి రామాలయంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తామని గురువారం ఆలయ ప్రాంగణంలోని ఏర్పాట్లను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివిధ విభాగాల అధికారులతో పర్యటించి పరిశీలించారు. ఉదయం నుంచి జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు, సీతారమచంద్ర స్వామి కళ్యాన మహోత్సవానికి కూకట్ పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కృష్ణారావు తెలియజేశారు కార్యక్రమం నేతలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# డీసీసీ, డియల్ అర్ సి సమావేశం

కామారెడ్డి బ్యూరో 26 మార్చ్ (విజన్ఆంధ్ర): గురువారం మినీ సమావేశం మందిరం లో జిల్లాలో బ్యాంకింగ్ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన డిసిసి / డియల్ అర్ సి సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. సభలో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై అమలు పరిస్థితిని సమీక్షించారు. 30.12.2025న జరిగిన గత సమావేశం లో ఆమోదించబడ్డ వాటిపై తీసుకున్న చర్యల నివేదికను పరిశీలించి, అనేక రంగాలలో పురోగతి నమోదైనట్లు గుర్తించారు.వ్యవసాయ రంగంలో పంట రుణాలు, టర్మ్ రుణాలు, మౌలిక సదుపాయాల రుణాల మంజూరు, పునరుద్ధరణను వేగవంతం చేయాలని బ్యాంకులకు సూచించారు. ఎంఎస్ఎంఈ రంగంలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో రుణ మంజూరులో మెరుగుదల, స్వయం సహాయక బృందాల బ్యాంక్ అనుసంధానం కింద అమలు పురోగతి రుణాల కింద ఉన్న ఖాతాల రికవరీ కోసం సంయుక్త చర్యలు, ఎస్సీ /ఎస్టీ కార్పొరేషన్ల పథకాల కింద యూనిట్ల స్థాపనలో కొంత పురోగతి పెండింగ్‌లో ఉన్న వాటి లక్ష్యాలను చేరుకోవాలని మత్స్య, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన కెసిసి రుణ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. డి సిసి/డి యల్ అర్ సి సమావేశాలకు బ్యాంక్ కంట్రోలర్ల హాజరు తప్పనిసరి అని స్పష్టం చేశారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు:




వార్షిక రుణ ప్రణాళిక 2025-26 లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకులు మరింత కృషి చేయాలని, ప్రాధాన్యతా రంగాలకు రుణ ప్రవాహాన్ని పెంచాలని,పెండింగ్ దరఖాస్తులు, యన్ పి ఎఖాతాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని బ్యాంకులు తమ డేటాను సకాలంలో సమర్పించాలని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు.అన్ని శాఖలు బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. మార్చి 26 (విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు,తాజా మాజీ కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు,పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు శ్రీరామ నవమి పర్వదిన హాశుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినంన ప్రజలు అందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా. శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం. వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము. రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయింది. వశిష్ఠుడు ఇచ్చిన రామనామము ఎంతగొప్పది అంటే ర అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము. మ కారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము. రామ అన్నప్పుడు అగ్ని బీజము అమృత బీజము అనుసంధానము ఎవరు రామ నామమును చదువుతుంటే ర అనడమువలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి. మ అన్నప్పుడు నోరు మూసుకుని మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. రాముని ఉద్దేశించి అనకపోయినా శ్రీరామ అన్నా రామ అన్న నామమునకు అంత శక్తి ఉన్నది. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము చదవబడుతుందో ఎంతకాలము రామచంద్రమూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుంది. లోకము సుభిక్షముగా ఉంటుంది. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు. అందరికీ రామ భక్తి కలుగుగాక స్వామి మన చేత రామనామము పలికించుగాక రాముని యొక్క బలము పెరుగుగాక. అని మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు

# నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గురువారం: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మహిళలు , బాలికల రక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకం ద్వారా ములుగు జిల్లాలో "ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" పైలట్ ప్రాజెక్టను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని తమ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భద్రతా ప్రమాణాలను పెంచడంపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లాలోని మహిళలు, బాలికలు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన అవకాశాలను కలిగి ఉండేందుకు గాను పింక్ ఆటోస్ సౌకర్యాలను కల్పించడం, జన సమూహ కూడలిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు,వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలింత మహిళలు, వారి శిశువుల భద్రత, పరిరక్షణకై పని ప్రదేశాలలో ప్రత్యేక క్రెష్ సెంటర్ల ఏర్పాటు, డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి, జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలైన మేడారం, లక్నవరం, రామప్ప, బోగత, మల్లూరు & దేవాదుల మొదలైన పర్యాటక కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.

# అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఏప్రిల్ 14న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి, అలాగే ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నిర్వహణపై దళిత, ప్రజా సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏప్రిల్ 14న జరగనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, అలాగే ఏప్రిల్ 5న నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆయా జయంతిల రోజున మహనీయుల జీవితగాథలను అందరికీ తెలియజేశాలా కళాజాత కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాంజీరావు, బీసీ శాఖ అధికారి ముజాహిద్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ దళిత, ప్రజా సంఘాల నాయకులు గంధంగట్టయ్య, గంధం నాగరాజు, మాదారి భోజరాజు, విశ్వం, వీరప్ప, రమేష్ భరత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అసెంబ్లీ సందర్శనకు తీసుకుని వెళ్లిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 26,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం అల్వాల్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 7, 8, తరగతులకు చెందిన సుమారు 60 మంది విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ సందర్శనకు తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యే, అల్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా, అసెంబ్లీ సమావేశాలు ఎలా జరుగుతాయి...? ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎలా పాలన నిర్వహిస్తారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధుల పాత్ర ఏమిటి వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తానని,మిమ్మల్ని అందరిని అసెంబ్లీ సందర్శనకు తీసుకుని వెళతానని హామీ ఇచ్చారు. వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, విద్యార్థులకు అసెంబ్లీ గ్యాలరీని ప్రత్యక్షంగా దర్శించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అసెంబ్లీ కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందడమే కాకుండా, భవిష్యత్తులో మంచి ప్రజా ప్రతినిధులుగా ఎదగాలనే ప్రేరణ కలిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు మురళీ కృష్ణ, సంగీత, రామ దేవి, సబిత, స్థానిక నాయకులు నేమూరీ శ్రీధర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, సురేష్, సురేష్ రెడ్డి, శరణ గిరి, అమూల్, సాగర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండలంలోని జ్యోతి పూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 26 మార్చి : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలదౌల్తాబాద్ మండలం శేరిపల్లి బంధారం గ్రామంలోని మహాత్మ జ్యోతి భా పూలే బిసి బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు.అన్నం, బెండకాయ కూర, పాలకూర పప్పు, రసం, నెయ్యి, పెరుగు లను పరిశీలించారు. పాలకూర పప్పు మరి ఇంత పలచగా ఉంటుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో ఇలాగే వండుతారా అని వంట సిబ్బంది పైన మండిపడ్డారు. కూరలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వంట గది, డైనింగ్ హాల్ ఎల్లపుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.గురుకుల ప్రాంగణం కలియ తిరిగారు. విద్యార్థులకు మరుగుదొడ్లు మైదానంలో ఉన్నాయని రాత్రి వేళల్లో భయపడుతున్నారని వసతిగృహంలోమరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రిన్సిపల్ కలెక్టర్ కి తెలపగా సానుకూలంగా



స్పందించి ఈడబ్ల్యూఐడిసిఅధికారులువచ్చిదానికిసంబంధించిన ఎస్టిమేట్ వేస్తారని తప్పనిసరిగా నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థుల క్రమశిక్షణ అలవాట్లు, ప్రవర్తన నియమావళి ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు మానిటర్ చెయ్యాలని చదువు, భోజనం, వసతి విషయం లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# లింగపల్లిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

## - గ్రామ సంఘ భవనానికి భూమి పూజ

కామారెడ్డి బ్యూరో మార్చ్ 26(విజన్ ఆంధ్ర): గురువారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి,గ్రామ సంఘం భవనానికి భూమి పూజ. అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చూశారు చేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించి , నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గృహ ప్రవేశానికి పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లను వచ్చేనెల 6వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల మల్లవ్వ శివ, పెద్దోళ్ల చంద్రకళ, పెద్దవ్వ, కవితలు నిర్మించుకుంటున్న ఇళ్లను నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు అదేవిధంగా గ్రామ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆరోగ్యం, సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారిని ఎత్తుకొని ప్రేమగా ఆప్యాయంగా పలకరించారు. అంగన్వాడి కేంద్రంలోని మెనూ ను పరిశీలించడం తో పాటు స్టోర్‌రూమ్ ను తనిఖీ



చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే గుడ్ల బరువు, నాణ్యతను కూడా తనిఖీ చేసి, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన అవసరాన్ని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్నం లక్ష్మి, పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, అడిషనల్ అడిషనల్ కలెక్టర్, డిఆర్ డి ఒ విజయలక్ష్మి, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా ఇంధన, ఎల్పిజి గ్యాస్ నిలువలు

## ప్రజలెవరు అసత్యప్రచారాలను నమ్మవద్దు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు మార్చి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా ప్రజలకు సరిపడా ఇంధన, ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల నిలువలు ఉన్నాయని ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ వంట గ్యాస్ మరియు పెట్రోల్, డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంధన నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని, సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీల వద్ద సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని, ముందస్తు బుకింగ్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా డీలర్లు, రీటైల్ యూనిట్లు, సివిల్ సప్లైస్ అధికారులతో సమన్వయం చేయడం



జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా కూడా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ప్రజలెవరు సోషల్ మీడియాలో,ఇతర మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలను, వదంతులను నమ్మి ఆందోళనకు గురికావద్దని కోరారు. ఇంధనాన్ని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బాసట : కలెక్టర్ కీలక ఆదేశాలు

## బయట అప్పులు చేయొద్దు..

## స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్వయంగా ముందస్తు పెట్టుబడి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నవారికి, బయట అప్పులు చేయకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ గోపాలపేట మండల పరిధిలో బుద్దారం గ్రామాన్ని సందర్శించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో గతంలో మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఇప్పటికే మంజూరు చేసిన ఈ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులను త్వరగా గుర్తించాలని తహసిల్దార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల కమిటీని ఆదేశించారు. లబ్ధిదారులకు త్వరలోనే పట్టాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో గతంలో కొందరు అకతవకలకు పాల్పడ్డారని కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



అలాగే, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణం కోసం ఎవరితోనూ అప్పులు చేయవద్దని సూచించారు. ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక అవసరం ఉంటే స్వయం సహాయక సంఘాల (రాం+ం) ద్వారా రుణాలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ పీడీ విఠోబా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి విజయ్ కుమార్, తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కీచక ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలుతీసుకోవాలి

## ఎంఈఓ పాఠశాలహెచ్ఎం లను వెంటనే సస్పెండ్ చేయాలి

## సీఎం విద్యాశాఖ మంత్రి ఇలాకాలో బాలికలకు భద్రత లేదా..

## ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్.

నారాయణపేట ప్రతినిధి, మార్చి 26 (విజన్ ఆంధ్ర): కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలం మోమినపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన స్వామి అనే ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని నారాయణపేట ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్, నగర కార్యదర్శి సతీష్, నగర కార్యదర్శి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, క్రాంతి గురువారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. 7వ తేదీన కంప్యూటర్ ల్యాబ్‌కు పిలిపించుకుని వెకిలి చేష్టలకు పాల్పడిన ఉపాధ్యాయుడు సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యాలు, విషయం బయటికి రాకుండా ఉండేందుకు ప్రయత్నించిన ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు, గ్రామ పెద్దలు విషయం బయటకు రాకుండా చూడడం దారుణమని తీవ్రంగా ఖండించారు. సీఎం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నియోజకవర్గంలో విద్యార్థినిలకు భరోసాలు లేకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.




మీ చేతిలోనే విద్యావ్యవస్థ పెట్టిన అని మొన్న సిద్దిపేటలో మీరే చెప్పారు అంతలోపే మీ సొంత నియోజకవర్గం నీవు పుట్టి పెరిగి తిరిగినటువంటి మద్దూరు గ్రామమైనటువంటి మోనాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఇంత దారుణమైన పరిస్థితి నెలకొనడం అనేది చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ అనేది ఇంతకు ఇంతగా రోజురోజుకు భ్రష్టు పట్టిస్తున్నారని ఒక చదువులు చెప్పే గురువే ఇలాంటి లైంగిక చర్యలకు పాల్పడుతున్నప్పుడు మీ చేతుల విద్యా వ్యవస్థను పెట్టుకుని కూడా మీరు ఎటువంటి చర్యలు తీసుకోకుండా దాన్ని కప్ పెట్టే ప్రయత్నం చేయడం చాలా సిగ్గుచేటు చేటన్నారు.ఉపాధ్యాయుని సస్పెండే కాదు మొత్తానికి ఉపాధ్యాయ బాధ్యత నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడి వ్యవహారం బయటికి రాకుండా చూసిన ఎంఈఓ హెచ్ఎం లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రాయపోల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 26 మార్చి : గజ్వేల్ నియోజకవర్గం లోనిరాయపోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ అరెపల్లి లో ఫీల్డ్ విసిట్ లో ఉన్నట్లు సిబ్బంది తెలపగా వీడియో కాల్ చేసి నిజనిర్ధారణ చేశారు. ఏదో ఒక సాకు చెబుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రోజు వారిగా ఆసుపత్రి సమయవేళలుపాటించాలని ఎల్లపుడు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలనిఆదేశించారు. అనంతరం రాయపోల్ మండలకేంద్రంలోనితహసీల్దార్కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. తహసిల్దార్ నుండి కింది స్థాయిసిబ్బంది వరకు సమయ వేళలు పాటించాలని ఆదేశించారు. రిజిస్టేషన్ వివరాలు ఆరా తీశారు. ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ బిఎల్ఓ పని తీరును పర్యవేక్షణ చెయ్యాలని తహసీల్దార్ ను ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణలో మండలంలోని ఆయా గ్రామాల్లో భూయజమానులతో మాట్లాడి ఆర్బిటరేషన్ 100 శాతం పూర్తి చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ



ఖమ్మం , మార్చ్ 26 (విజన్ ఆంధ్ర):25వ డివిజన్ రిక్కాబాజర్ సెంటర్ నందు ఇందిరమ్మ ఇల్లు ను లబ్ధిదారితో కలిసి కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ప్రారంభించారు . గత 30 సంవత్సరాలుగా 25వ డివిజన్ రిక్క బజార్ సెంటర్ ప్రాంతంలో రేకుల ఇంట్లో నివాసమంటూ టీ స్టాల్ మీద కుటుంబాన్ని పోషించుకుంటూ గడుపుతున్నామని ఎప్పటినుంచో తను సొంతిల్లు కట్టుకొని దాంట్లో ఉండాలని కోరిక ఉండేది . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా సొంత ఇంటి కళ్ళ నెరవేరిందని లబ్ధిదారి గుమ్మడివెల్లి ఉషా వర్క్ హర్షం వ్యక్తం చేసారు.

## సూర్యాపేటలో వెయ్యి సంవత్సరాల జ్యోతిర్లింగ దర్శనం..



సూర్యాపేట మార్చి 26:(విజన్ ఆంధ్ర): వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగ దివ్య దర్శనం ను మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,సూర్యాపేట పట్టణ భక్తులు దర్శించుకున్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్లో సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. భారతదేశంలోని జ్యోతిర్లింగాల్లో మొదటిదైన వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని గజని మహ్మద్ ధ్వంసం చేసిన తరువాత అందులోని మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని అగ్ని హోత్రి బ్రాహ్మణులు గోప్యంగా దాచి నేటి వరకు పూజలు నిర్వహిస్తున్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగం నేటి వరకు మన కళ్ళకు అందనిది. జ్యోతిర్లింగాలను సూర్యాపేట పట్టణ ప్రజలకు బ్రహ్మర్షి రిషి దేవ వ్రత్ జి, సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ అదృష్టాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, కౌన్సిలర్స్ కొనతం రాజేష్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు వంగవీటి రమేష్,బుద్ధ బిక్షపతి,సందీప్ బాణాల శ్రీనివాస్,రాధాకృష్ణ, నరేందర్ భరద్వాజ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఉప కమీషనర్ చాముండేశ్వరి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 26: పరిసిరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తో కలసి పర్యటించిన చాముండేశ్వరి నిత్యం ఇంట్లో పేరుకుపోతున్న చెత్తను, చెత్త తరలించే కార్మికుల రిక్షాల్లో మాత్రమే వేయాలని సూచించారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తూ పారిశుధ్య సమస్యకు కరణమవుతున్న వారిని గుర్తించి వారిపట్ల చార్యలు, అదే విధంగా భారీ జరిమానా విధిస్తామని ఉప కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు హన్మంత్ రావు , ఎస్ఆర్పి చైతన్య, రాములు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష... ప్రిన్సిపల్ ఏ విజయ...



కొత్తగూడెం బ్యూరో మార్చి 27 ( విజన్ ఆంధ్ర):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏకలవ్య ఆదర్శ పాఠశాల రామవరం లో గల (ఈఎంఆర్ స్ )పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు, ఈనెల 29 ఆదివారం రోజున ఉదయం 10:30 ని..నుండి 12:30.ని..వరకు ప్రవేశ పరీక్ష జరుగును. ఈ ప్రవేశ పరీక్షకు అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు, అడ్మిట్ కార్డులను, ఈఎంఆర్ఎస్ వెబ్సైట్ నుండి, డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రిన్సిపల్,ఏ. విజయ, తెలియజేస్తున్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందు, పరీక్ష హాల్లోకి ప్రవేశము కల్పించును. సుదూర ప్రాంతాల నుంచి రావలసినటువంటి విద్యార్థిని విద్యార్థులు,సమయపాలన పాటించి ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అడ్మిట్ కార్డులో ఉన్నటువంటి చిరునామా ను విద్యార్థిని,విద్యార్థులు, సరి చూసుకొని,అడ్మిట్ కార్డు తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకుని రావలసిందిగా, ప్రిన్సిపల్ ఏ విజయ తెలియజేస్తున్నారు. ఈ ఎం ఆర్ ఎస్ పాల్వంచ రామవరం అనే పాఠశాల చిరునామా రామవరం లోని పంజాబ్ గడ్డ ప్రాంతంలో ఉన్నది. ఈ యొక్క స్కూలు అడ్రస్సు. విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈఎంఆర్ఎస్ పాల్వంచ అని చిరునామాతో పాల్వంచలో,ఈ యొక్క స్కూలు ఏర్పాటు చేయబడలేదని,ఇది రామవరం లోని కృషి విజ్ఞాన్ కేంద్రం పక్కన ఉన్నటువంటి ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయబడిందని,విద్యార్థిని తల్లిదండ్రులు గమనించగలరు. విద్యార్థులు సరైన సమయానికి ఒరిజినల్ అడ్మిట్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు,పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపల్ ఏ. విజయ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.

## సత్తుపల్లి డిపో ఎదుట సీఐటీయూ ధర్నా



సత్తుపల్లి మార్చి26(విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బస్సుల విధానంతో తెలంగాణ ఆర్టీసీ సంస్థ రక్షణ,కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని,కార్పోరేట్ సంస్థలు ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణను చేయడం సహేతుకం కాదని వెంటనే విద్యుత్ బస్సుల నిర్వహణ ను ఆర్టీసీ కి అప్పగించాలని సిఐటియు ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరావు లు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఆర్టీసీ సత్తుపల్లి బస్ డిపో వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో డి.ఎం. కార్యాలయం ప్రధాన గేటు ఎదుట ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డి.ఎం. గురజాల లక్ష్మీ నారాయణ కు ఇచ్చారు. ధర్నాలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా నేత శీలం సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం–2019 మరియు విద్యుత్ బస్సుల విధానంతో ఆర్టీసీల రక్షణ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందన్నారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెరుగుతుందని తద్వారా సంస్థ విస్తరించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ఆశించామన్నారు. అందుకు భిన్నంగా కార్పోరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పజెప్తు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమర్థవంతంగా ప్రయాణికులకు ప్రయాణ సేవలు అందిస్తున్న ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పగించడమేంటని ఆయన ప్రశ్నించారు. వెంటనే విద్యుత్ బస్సుల విధానంలో అవసరమైన మార్పులు చేసి విద్యుత్ బస్సుల కొనుగోలు,నిర్వహణ,ఆపరేషన్ అన్నీ ఆర్టీసీ సంస్థ నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ బస్సుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వాలు ఆర్టీసీలకు నిధులు సమకూర్చాలన్నారు. బస్సుల నిర్వహణ ఖర్చు,ఆదాయం కు మధ్య ఉండే వయబులిటీ గ్యాప్ ఫండ్ ను ప్రభుత్వం ఆర్టీసీకి సమకూర్చాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు 2021 మరియు 2025 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని,2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఉద్యోగ భద్రత,భరోసా కల్పించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,ఆర్టీసీ లో యూనియన్ల పై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ ల విధానంలో మార్పుచేయాలని,జిసిసి పద్ధతిని రద్దు చేయాలని,ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసిలకు ఇవ్వాలని,ఆర్టీసి లే నేరుగా విద్యుత్ బస్ లు సమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలని,అందుకోసం ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించాలని,ఆర్టీసి బస్ ల ఆపరేషన్ ఖర్చుకు,ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలని,విద్యుత్ బస్ బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్ షాప్ లలో చేయించాలని,అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని,ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్ ల సంఖ్యను పెంచాలని,పిఎంఇ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలని,ఆర్టీసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని. ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం,సంస్థ బలోపేతం కోసం ప్రభుత్వం, యాజమాన్యం సరైన ఆలోచన చేయకపోతే ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో: చప్పిడి భాస్కర్,దాసు శీలం కరుణ తదితరులు పాల్గొన్నారు.

## సాదాబైనమా, భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర): జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనామ, భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వీసీ హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్ లతో పెండింగ్ సాదాబైనమా, భూభారతి, భూ సమస్యలపై వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలుదారు, అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకునేలా జీవో 76ను జారీ చేసినట్లు తెలిపినారు. సాదా బైనామా ద్వారా భూములు అమ్ముకునే సమయంలో అమ్మే వ్యక్తి రికార్డు నందు నమోదు కలిగి ఉండాలని, అదే విదంగా పట్టా భూములను మాత్రమే ప్రాసెస్ చేయాలని సూచించారు. వీటితో పాటు భూమి మీద పొజిషన్ తో పాటు, 5ఎకరాల లోపు భూములు కలిగివున్న వారికీ మాత్రమే పరిష్కరించాలన్నారు. నోటీస్ జారీ చేసి 30 రోజులు పూర్తి అయిన వాటిని పరిష్కరించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంచనామా చేయాలని తెలిపారు. చాలన్ కట్టే ముందు ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు సరిచేసుకోవాలని ఆదేశించారు. సాదా బైనమా దరఖాస్తులకు పరిష్కారం తొందరగా పూర్తి చేసి అర్హులైన వారికి 13 బి పట్టాలను జారీ చేయాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కారం చూపాలని, అలాగే కోర్టు కేసులు, హైకోర్టులో నమోదైన కేసులకు విధిగా జవాబు ఇవ్వాలన్నారు. అదే విదంగా స్లాట్స్ బుకింగ్ క్యాన్సిల్ చేసుకున్న వారికి రీ పేమెంట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టలని సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ కింద ఎలక్షన్ మ్యాపింగ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఫారం 6,7,8 పెండింగ్ లేకుండా చూడాలని, అదే విదంగా మరణించిన ఓటర్లను జాబితా నుండి తొలగించాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్డెంట్లు సాయిగౌడ్, శ్రీలత, సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిథిలా స్టేడియంలో మహా వైభవం

### శ్రీ సీతారాముల కల్యాణానికి సిద్ధమైన భద్రాచలం



కొత్తగూడెం బ్యూరో మార్చి 27( విజన్ ఆంధ్ర): భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే శ్రీరామనవమి వేడుకలు దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. లోకోద్ధరణ కోసం జగదభిరాముడిగా,దశరథ నందనుడిగా శ్రీరాముడు అవతరించిన ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం సిద్ధమైంది. చైత్రశుద్ధ పాడ్యమి (ఉగాది) నుంచి ప్రారంభమైన వసంత నవరాత్రులు నవమి నాటికి పూర్తి దశకు చేరుకుంటాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా భక్తులు రామనామస్మరణతో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ వస్తుంది. స్వామివారి కల్యాణం నిర్వహణకు మిథిలా స్టేడియం పూర్తిగా సిద్ధమైంది. మార్చి 26న నవమి తిథి ప్రవేశించినప్పటికీ, సూర్యోదయ తిథి మరియు వైష్ణవ సాంప్రదాయం ప్రకారం వేద పండితులు నిర్ణయించిన ముహూర్తంలో మార్చి 27న స్వామివారి కళ్యాణం జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కళ్యాణానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.

చలువ పందిళ్లు,తాగునీరు,మజ్జిగ పంపిణీ

గోదావరి తీరంలో స్నానాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

గజ ఈతగాళ్ల నియామకం

మరుగుదొడ్లు,పారిశుద్ధ్య చర్యలు

ట్రాఫిక్ నియంత్రణ, విద్యుద్దీపాలంకరణ

కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించలేని భక్తుల కోసం తలంబ్రాలు ఇంటికే చేరే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. భక్తుల భారీ రద్దీ దృష్ట్యా ఐదంచెల భద్రత ఏర్పాటు చేశారు. ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసి,పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ నేతృత్వంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్చి 27న ఉదయం 11:06 నుంచి మధ్యాహ్నం 1:31 గంటల మధ్య అభిజిత్ లగ్నంలో వేదమంత్రోచ్చరణల నడుమ సీతమ్మవారి మెడలో మంగళసూత్రధారణ జరగనుంది. మరుసటి రోజు మార్చి 28న పట్టాభిషేక మహోత్సవం కన్నులపండుగగా నిర్వహించబడుతుంది. శ్రీరాముని జీవితం కేవలం పురాణగాథ మాత్రమే కాకుండా,మానవ జీవన విధానానికి ఆదర్శంగా నిలుస్తుంది. పితృవాక్యపాలన, ఏకపత్నీవ్రతం, ధర్మపాలన వంటి విలువలకు ప్రతీకగా రాముడు నిలిచాడు. శ్రీ సీతారాముల కళ్యాణం ధర్మం, దాంపత్యం,పరస్పర గౌరవం, త్యాగం వంటి విలువలను సమాజానికి అందించే మహోన్నత ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలుస్తోంది.

## భూగర్భ జలాలు పరిరక్షించడం అత్యంత ఆవశ్యకం – జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ) : భూగర్భ జలాలను పరిరక్షించడం అత్యంత ఆవశకమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ 2.0 ప్రాజెక్ట్ పూర్తి కావడం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. వికారాబాద్ జిల్లా భూగర్భ జలాల పరిరక్షణ అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నీటి వినియోగం పెరగడం, వర్షపాతం అసమానంగా ఉండడం వల్ల భూగర్భ జలాల మట్టాలు ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ, చెక్‌డ్యామ్‌లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ నిర్మాణాలు పెంచడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరచవచ్చని తెలిపారు. వ్యవసాయంలో డ్రిప్, స్ప్రింక్లర్ వంటి మైక్రో ఇరిగేషన్ పద్ధతులు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, డి ఆర్ డి ఓ, రాష్ట్ర భూగర్భ జల శాఖ, ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ డి ఆర్ డి ఏ క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు. వారు భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వర్షపు నీటిని సేకరించడం ద్వారా భూగర్భ జలాల రీచార్జ్ పెంపు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో పారిశుద్ధ్యం పనులపై దృష్టి

### శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్లో కమిషనర్ జి. శ్రీ జన ఐఏఎస్ అధ్యక్షతన రివ్యూ సమావేశం



శేరిలింగంపల్లి,మార్చి 26 (విజన్ ఆంధ్ర): ఇంటి చెత్త సేకరణను మరింత సమర్థంగా అమలు చేయాలని, కమర్షియల్ షాపులు తప్పనిసరిగా చెత్తను ఆటోలకు ఇవ్వాలని లేకపోతే పెనాల్టీలు విధించాలని నిర్ణయించారు.

పారిశుధ్య చర్యలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని, రహదారుల నిర్వహణ ఐటీ స్థాయికి అనుగుణంగా ఉండాలని సూచించారు. స్వీపింగ్ అనంతరం చెత్తను వెంటనే తొలగించాలని, ఫ్లైఓవర్లపై మట్టి, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు హేమంత్ ఐఏఎస్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేనున్నానంటూ భరోసా కల్పించిన బీఆర్ఎస్ నేత వేములపల్లి



ములుగు మార్చి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇంజపురి భిక్షపతి తల్లి ఇంజపురి రాజక్క మొదటి వర్ధంతి సందర్భంగా 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేసి మృతురాలి కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో అబ్బాపూర్ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్, ఉప సర్పంచ్ అన్న తిరపతి,మాజి సర్పంచ్ గండి కుమార్, ఆకుతోట చంద్ర మౌళి,జాకారం ఉప సర్పంచ్ బొట్ల కార్తిక్, ఉయ్యాల రాజయ్య, అన్నబోయిన వెంకటస్వామి, కుమార్ యాదవ్, లక్కమ్ శంకర్, కంప రవి పాల్గొన్నారు.

## రామాలయ అభివృద్ధికి పాటుబడిన బీఆర్ఎస్ నేత వేములపల్లి



ములుగు మార్చి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గురువారం ములుగు మున్సిపాలిటీ రెండో వార్డ్ పాల్ పల్లి రామాలయ గుడి మైక్ సెట్ కొనుగోలుకు తన వంతు కృషిగా 23,000 రూపాయలను రామాలయ కమిటీకి అందించి ఆ భగవంతుడు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి కృపకు పాత్రుడయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ భగవంతుని దయ ములుగు జిల్లా ప్రజలందరి పట్ల ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కమిటీ వారు మాట్లాడుతూ విషయం చెప్పగానే వెనువెంటే స్పందించి రామాలయ అభివృద్ధిలో భాగంగా మైక్ సెట్ కొనుగోలుకు ఆర్థిక సహాయం చేసిన వేములపల్లి బిక్షపతి వారి కుటుంబ సభ్యులను ఆ దేవుడు చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చేన్న విజయ్, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు దూడబోయిన శ్రీనివాస్ యాదవ్, లైసెట్టి రవి రామన్, కంది జీవన్ రెడ్డి ,కిరణ్ రెడ్డి, కవి రాజు, సంపత్, రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లపై పట్టింపు.. సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం..?

## అధికారుల ఇష్టారీతిపై విమర్శలు వెల్లువ డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్....

ములుగు మార్చి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ హాజరై మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడి నెలరోజులు దాటినా ప్రజా సమస్యలు యథాతథంగా కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉన్నప్పటికీ తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల నిర్వహణపై సరైన దృష్టి లేకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోతున్నాయి. పాలకవర్గం సూచనలు సైతం పట్టించుకోకుండా అధికారులు తాము అనుకున్న విధంగానే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి పన్నుల వసూళ్ల విషయంలో మాత్రం అధికారులు, సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలిసిన వారికి ఒక విధంగా, ఇతరులకు మరో విధంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తోంది. సమస్యలు పరిష్కరించకుండానే పన్నులను ముక్కుపిండి వసూలు చేయడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో సైడ్ డ్రైనేజీలు మురికితో నిండిపోవడం, దోమల సమస్య, కోతులు కుక్కల బెడద, అంతర్గత రహదారుల దుస్థితి, వీధి దీపాల లోపం, ఫుట్‌పాత్ సమస్యలు, ప్రధాన రహదారుల పక్కన




పేరుకుపోయిన మట్టి వంటి సమస్యలు నెలల తరబడి పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ సమస్యలపై దృష్టి సారించాల్సిన మున్సిపల్ కమిషనర్ మాత్రం పన్నుల వసూళ్లపైనే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పన్నులు చెల్లించలేదని ఒక షట్టర్‌కు తాళం వేసిన ఘటన దీనికి నిదర్శనంగా స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి ఆదాయ వసూళ్లపైనే దృష్టి కేంద్రీకరించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. వెంటనే సమస్యలను పరిష్కరించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డీవైఎఫ్ఐ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల కార్యదర్శి మందపల్లి భరత్ ములుగు మండల అధ్యక్షుడు చింత రాజు ఎండి ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కరపత్రం విడుదల

## బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి పల్లగొర్ల మోదీరాందేవ్

చౌటుప్పల్ : ఓబీసీ సమస్యల పైన మార్చి 30,31న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ బస్టాండ్ వద్ద ఉన్న సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేసి అభివాదం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు, దీషి విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ వీ ఆర్ కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ అన్న ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే SC, ST,BC బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జన గణనలో కుల గణన చేయాలని,దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు, రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా తుంగలోకి తొక్కింది బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది రాష్ట్ర ప్రభుత్వం మొన్న పెట్టిన బడ్జెట్లో 62% శాతం ఉన్న బీసీలకు 3 శాతం నిధులు కేటాయించడం దుర్మార్గం గత బడ్జెట్లో పదివేల కోట్ల నిధులు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం 1800 కోట్లు బీసీల అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లు



ఉంది,బీసీల సత్తా ఐక్యతను రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం చూస్తాదని హెచ్చరించారు కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయాలి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని ,,, రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి తీరా ఎలక్షన్ల టైం లో బీసీ బిల్లుకు గోవింద కొట్టింది రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంటులో ప్రవేట్ బీసీ బిల్ పెట్టాలని డిమాండ్ చేశారు ఈ రాష్ట్ర ప్రభుత్వం చదువుకుందాం అంటే స్కాలర్షిప్ లు ఇవ్వదు రాజకీయంగా వద్దామంటే రిజర్వేషన్లు ఇవ్వదు ఎంతసేపటికి కమిషన్ వచ్చే దానికి మూటల అప్పుజెప్పే పథకాలకు మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతుంది బీసీలకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ఒక మిలిటెంట్ శక్తిగా ఏర్పడి ఉద్యమిస్తామని హెచ్చరించారు సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజిక వేత ఉద్యమకారుడు బెల్లి చంద్రశేఖర్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకల శ్రీనివాస్,దాసరి లవ్లేష్, దాసరి శ్రీనివాస్, గోగు లింగం, బెల్లి మధుకర్,మహేష్, నరారి మల్లేష్, వీరయ్య, సైదులు గౌడ్, విగ్నేష్, సత్తయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు

# నేత్రపర్వంగా శ్రీ సీతారాముల ఎదుర్కోళ్ళు మహోత్సవం..



సూర్యాపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర): శ్రీరామనవమి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అలంకార్ బజార్ శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం 49వ వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక గీత మందిరం నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకొచ్చి కలశ స్థాపన పూజలు నిర్వహించారు. అనంతరం పసుపు దంచి వేడుకలను ప్రారంభించి సాయంత్రం శ్రీ సీతారామ కళ్యాణ ఎదుర్కోలు మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మీలా మహదేవ్ మాట్లాడుతూ నేడు అలంకార్ బజార్లో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, కోశాధికారి మురారిశెట్టి శ్రీదర్, ఉపాధ్యక్షులు కాసం జగన్, గుడిపాటి సురేష్, గోదల మల్లారెడ్డి, వీర్లపాటి రమేష్, తోట రాజగోపాల్, వీర్లపాటి విజయ్, సంయుక్త కార్యదర్శులు పోతుగంటి మనోహర్, బూర్ల మధు, రజనీకాంత్, ఏకాంబరం, జూలకంటి ఉదయ్ తో పాటు కార్యవర్గ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ భూములను ప్రభుత్వమే సర్వే చేసి పేదలకు పంపిణీ చేయాలి

## సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




బోడుప్పల్, మార్చి 26(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 10వ డివిజన్‌లో ఉన్న భగత్ సింగ్ నగర్ కాలనీ భూములను ప్రభుత్వం స్వయంగా సర్వే చేసి పేదలకు 60 గజాల చొప్పున పంపిణీ చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు.గురువారం సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి తహసీల్దార్ కృష్ణ చైతన్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరై మాట్లాడుతూ సర్వే నెం. 48లోని భగత్ సింగ్ నగర్ కాలనీలో కొంతమంది వ్యక్తులు ప్రైవేట్ సర్వేయర్లను తీసుకువచ్చి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల పట్టాలు లేని పేద ప్రజలకు అన్యాయం జరుగుతోందన్నారు. అదేవిధంగా కోర్టు పేరుతో రూ.3000లు, సర్వేయర్ పేరుతో ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. జీవో నెం. 58 ప్రకారం ఒకరికి 80 గజాల కంటే ఎక్కువ స్థలం ఇవ్వకూడదని ఉన్నప్పటికీ, గతంలో కొందరికి 120, 118, 116 గజాల చొప్పున పట్టాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని వెంటనే సరిదిద్దుతూ, పట్టాలు లేని వారికి ప్రాధాన్యత ఇచ్చి న్యాయంగా పంపిణీ చేయాలని కోరారు. అలాగే ప్రైవేట్ సర్వేలు జరగకుండా ప్రభుత్వం స్వయంగా సర్వే నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు విపి బాలరాజ్, మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ మాధవి, జి నాగరాజు, కే ప్రమీల, కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, బాపురాజు, రమాతార, నర్సమ్మ, ఆండాలు, ఇస్తారి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో వృద్ధురాలికి అరుదైన గుండె శస్త్ర చికిత్స

## వివరాలు వెల్లడించిన ప్రముఖ కార్డియాలజిస్ట్ విశాల్




నిజామాబాద్ మార్చ్26 (విజన్ఆంధ్ర ): గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న వృద్ధురాలికి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్సకు సంబంధించిన వివరాలను యశోద ఆసుపత్రి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ విశాల్ గురువారం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎస్సై భార్య 80 ఏళ్ల వయసున్న అనీస్ ఫాతిమా అనే రోగి, గత 2-3 సంవత్సరాలుగా శ్రమ చేసినప్పుడు ఆయాసం, అలసట వంటి ఫిర్యాదులతో యశోద ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. ఆమెకు తీవ్రమైన ఏయోర్టిక్ స్టెనోసిస్ (ఏయోర్టిక్ వాల్వ్ మూసుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. ఆమె శస్త్రచికిత్స చేయించుకోవడానికి భయపడి, నొప్పితో కొద్దికాలంగా బాధపడుతుందన్నారు. ఆమె సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి చేరుకున్నప్పుడు, డాక్టర్ విశాల్ ఖంటే,డాక్టర్ మహమ్మద్ వహాజ్ అలీ ఆమెకు మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ (ఎం ఐ సి ఎస్/ కీ హోల్ హార్ట్ సర్జరీ) చేయించుకోవాలని సలహా ఇవ్వడం జరిగిందన్నారు . ఎముకను కోయకుండా రోగికి కీ హోల్ హార్ట్ సర్జరీ (MICS`AVR) చేశారు. ఇది ఒక కొత్త సాంకేతికత, అత్యాధునిక పరికరాలతో చికిత్స నిర్వహించగా సర్జరీ సక్సెస్ అయి వేగంగా కోలుకోవడం జరిగిందని డాక్టర్ విశాల్ తెలిపారు.శస్త్రచికిత్స జరిగిన 4 రోజుల తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేశామని, చికిత్స విజయవంతం కావడంతో ప్రస్తుతం, శస్త్రచికిత్స జరిగిన ఒక నెల తర్వాత, ఆపరేషన్ చేసిన చోట స్వల్ప నొప్పి మినహా ఆమెకు ఎటువంటి లక్షణాలు లేవని ,తన రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోగలుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ పాల్గొన్నారు.

# ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటి ని విస్తరించాలి

## ఇందూరులో నిర్మించిన ఐటీ హబ్ బోసి పోతుంది.. శాసన సభలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




నిజామాబాద్ మార్చి 26:(విజన్ ఆంధ్ర )రాష్ట్రంలోని ద్వితీయశ్రేణి నగరాల్లో ఐటీని విస్తరించి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం ఐటీ, మున్సిపల్ అంశాలపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఇందూరు లో నిర్మించిన ఐటీ హబ్ నిరాదరణకు గురవుతుందన్నారు. సుమారు 45 కోట్ల వ్యయంతో నిర్మించిన ఐటీ హబ్ లో 23 కంపెనీలు ఉండాల్సింది కేవలం 10 మాత్రమే పనిచేస్తున్నాయన్నారు అవి కూడా ఎమ్ఎన్సీ కంపెనీలు కాకుండా స్టార్టప్, బీపీవో ఉన్నాయన్నారు. ప్రధానంగా డిగ్రీలు, పీజీలు చేసిన వేలాది మంది నిరుద్యోగ యువత గల్ఫ్ బాట పట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే స్థానిక యువత హైదరాబాద్ లో తక్కువ వేతనాలకు ఉద్యోగాలు చేసి ఇబ్బందులకు గురవుతున్నారని, అదే సొంత నగరాల్లో ఐటీ ఉద్యోగాలు కల్పిస్తే వారికి ఆసరాగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. నిజామాబాద్ లో ఉన్న రామర్తి చెరువు, బొందెం చెరువు, పులాంగ్ వాగు సగానికి పైగా కబ్జా కి గురవుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జిల్లా కేంద్రంలో రెండు చోట్ల ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేయాలని, ఫుట్ పాత్ కబ్జాలపై దృష్టి సారించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే కబ్జాలను అరికట్టే అవకాశం ఉంటుందన్నారు. అలాగే నగర సుందరీకరణ కూడా ఏర్పడుతుందన్నారు.

# ఆయిల్ పామ్ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి


నిజామాబాద్, మార్చి 26 :( విజన్ ఆంధ్ర) నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహిస్తూ జిల్లాలో ఈ ఏడాది 7 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరిగేలా అంకిత భావంతో పని చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం వ్యవసాయ, ఉద్యానవన, సహకార శాఖల అధికారులతో, ఆయిల్ పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ఎంతో లాభదాయకమైన ఈ పంట సాగును చేపట్టి రైతులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు సరైన విధంగా అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయి అధ్యయన యాత్రల ద్వారా వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.అన్ని రైతు వేదికలలో విరివిగా సమావేశాలు నిర్వహిస్తూ, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మద్దతు ధర, సుదీర్ఘ కాలం పాటు ఏటేటా సమకూరే రాబడి, అంతర పంటల సాగుకు గల అవకాశాలు తదితర అంశాలను వివరించాలని, ఆదర్శ రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాలో త్వరలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని, దీని కోసం అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనివల్ల కంపెనీ వారు రైతుల వద్దకే వచ్చి పంట దిగుబడి సేకరించేందుకు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. ఇప్పుడు కూడా రైతులకు ఇబ్బంది లేకుండా కలెక్షన్ సెంటర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలో 2022-23వ సంవత్సరం నుండి ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టగా, ఇప్పటివరకు 2375 మంది రైతులు 6164 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంటను సాగు చేస్తున్నారని కలెక్టర్ వివరించారు. మూడు సంవత్సరాలు దాటిన మీదట పంట దిగుబడులు కూడా చేతికి అందడం ప్రారంభం అయ్యిందని తెలిపారు. సుమారు 1476 ఎకరాలలో ఆయిల్ పామ్ గెలలు కోతకు వచ్చాయని, తద్వారా రైతుల ఖాతాలలో 2.50 కోట్ల రూపాయల డబ్బులు కూడా జమ అయ్యాయని అన్నారు. అంకాపూర్ లో మార గంగారెడ్డి, కోటగిరి మండలం ఎత్తొండలో ఎం.రమాదేవి, అర్గుల్ లో మధుసూదన్ రెడ్డి, కొప్పెర్ల గంగారం తదితర ఆదర్శ రైతులు ఇప్పటికే ఆయిల్ పామ్ సాగు ద్వారా లాభాలు పొందుతున్నారని, రైతులు వారి తోటలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన జరిపేలా అధ్యయన యాత్రలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కోసం సరిపడా మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఒక్కో మొక్క ధర 193 రూపాయలు కాగా, రైతులు కేవలం 20 రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం 173 రూపాయల సబ్సిడీ సమకూరుస్తోందని అన్నారు. అంతేకాకుండా పంట సాగు కోసం నాలుగు సంవత్సరాల పాటు ఎకరానికి 4200 రూపాయల చొప్పున ఆర్థిక తోడ్పాటును, డ్రిప్ ఇరిగేషన్ కోసం ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం, ఇతరులకు 90 శాతం సబ్సిడీని అందిస్తోందని వివరించారు. ఆయిల్ పామ్ పంటకు కోతులు, పశువుల బెడద వంటివి ఉండవని, తక్కువ ఖర్చుతో సుదీర్ఘ కాలం పాటు సుమారు 30 సంవత్సరాలు దిగుబడి పొందవచ్చని సూచించారు. ఏ రకంగా చూసినా ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదాయకమైనందున రైతులను ఈ పంట సాగు దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాగా, ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధన కోసం ఉద్యానవన శాఖకు అవసరమైన తోడ్పాటును అందించాలని వ్యవసాయ, సహకార శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు జె.గోవిందు, వీరస్వామి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ప్రీ యునిక్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కిరణ్, ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు, ఏ.ఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి , హనుమాన్ జయంతి ర్యాలీల సందర్భంగా ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

## డి.జె వాడకం పూర్తిగా నిషేధం

నిజామాబాద్ మార్చ్26:( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ జిల్లాలో శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి కార్యక్రమంలో, నిర్వహణ సందర్భంగా గురువారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి శోభాయాత్ర ర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ర్యాలీలో పాటించవలసిన నియమ ,నిబంధనలు క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహం జరుపుకోవాలని, ర్యాలీ పూర్తిగా ఆధ్యాత్మికముగా నిర్వహించుకోవాలని, అదే సమయంలో ఇతరులకు , సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీరామ నవమి,హనుమాన్ జయంతి శోభాయాత్రను గత సంవత్సర క్రితం జరిగిన మాదిరిగానే అనుమతి గలదు అదే రూట్ లో నిర్వహించాలి. కొత్త రూట్ లకు అనుమతి ఎలాంటిది లేదు పాత రూటు ప్రకారమే, అనుమతి గలదు నిర్వాహకులు తప్పనిసరి వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి వారికి ముందుగానే ర్యాలీకి సంబంధించినటువంటి, సూచనలు తెలియజేయాలి. పోలీస్ కమిషనర్ సూచించారు . డిజె సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధమని తెలియజేశారు. డ్రోన్లు వాడకం నిషేధమని తెలిపారు.ఈ సమావేశంలో ర్యాలీ ఆర్గనైజర్లు వారి సందేహాలు, సలహాలు పోలీస్ కమిషనర్ స్వీకరించారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) జి. బస్వారెడ్డి , నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , సిఐలు , ఎస్సైలు మరియు విశ్వహిందూ పరిషత్ , బజరంగ్దళ్ , ఆర్య సమాజ్ , హిందు వాహిని , ఏబీవీపీ తదితరులు పాల్గొనడం జరిగింది


# శ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి దేవస్థానం : హుండీ ఆదాయం రూ.5,71,43౹



గద్వాల మార్చి 26 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిషేడ్ లో వెలసిన శ్రీ జమ్ములమ్మ, పరశు రామ స్వామి దేవస్థానం నందు గురువారం దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి , ఆలయ కార్యనిర్వాహణాధికారి .ఆర్.పురేందర్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ ,సిబ్బంది, సేవాపరులు , గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి హుండీ లెక్కింపు యందు 30 రోజులకు గాను మొత్తం ఆదాయం రూ.5,71,439 /- అక్షరాల అయిదు లక్షల డెబ్బై ఒకటి వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చినదని, ఇట్టి హుండీ లెక్కింపు యందు వెండి, బంగారం ఏమియు రాలేదని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ తెలియజేశారు.

# సోషల్ మీడియా మాధ్యమాలలో పెట్రోల్, డీజిల్ పై జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరాదని కోరారు

## తెలంగాణ రాష్ట్ర పెట్రోల్ పంప్, డీలర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల దినేష్ రెడ్డి




నిజామాబాద్ మార్చ్26 ( విజన్ ఆంధ్ర): ప్రముఖ వ్యాపారవేత్త తెలంగాణ రాష్ట్ర పెట్రోల్ పంప్ డీలర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల దినేష్ రెడ్డి నిజామాబాద్ ప్రెస్ క్లబ్ గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సోషల్ మీడియా మాధ్యమాలలో పెట్రోల్, డీజిల్ పై జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరాదని కోరారు . దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది పెట్రోల్ పంప్ యజమానులు చేస్తున్న పనిగా కొందరు మాట్లాడడం బాధాకరంగా ఉందని పెట్రోల్ కంపెనీ ల నుండి వస్తున్న సాదక బాధకాలను నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది .ప్రజలు ఎవరు కూడా తమ రోజు వారి అవసరాల కొరకు పెట్రోల్ మరియు డీజిల్ కొనుగోలు చేయాలన్నారు.ఫ్యూయల్ సప్లై కొరకు ఎటువంటి అపోహ పెట్టుకోవద్దని కోరారు.మరియు కొన్ని కంపెనీలు తమ స్వలాభం కోసం ఇష్టానుసారంగా పెట్రోల్ పంపు డీలర్లను సృష్టించారని మరియు పెట్రోల్ పంప్ యజమానులకు వ్యాపారం గిట్టుబాటు కాక సతమతశీ అవుతున్నారని తెలిపారు . ప్రజలు జాగ్రత్తతో అవసరానికి మించి పెట్రోల్ పోయించుకుంటున్నందున అత్యవసర సేవలకు ఆటకం కలుగుతుందని తెలిపారు. ప్రజలు సంయమనం పాటించి సామాజిక స్పృహతో బాధ్యతతో మెలగాలని పిలుపు నిచ్చారు.

# సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన సర్పంచ్...



కామారెడ్డి బ్యూరో మార్చ్ 26 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో గురువారం ఎన్ ఆర్ఇజిఎస్ నిధులో మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్దరములు చేశారు .కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్దరములు, ఉపసర్పంచ్ జాలిగామ స్వామి, పంచాయితీ కార్యదర్శి సౌందర్య ,మాజీ దోమకొండ జడ్పీటీసీ తిర్మలగౌడ్ , బీబీపేట వైస్ ఎంపీపీ కాపేర రవీందర్ రెడ్డి , దోమకొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతరాం మధు జాలిగామ రాజు,మాజీ సర్పంచ్ నాంపల్లి , మాజీ ఉపసర్పంచ్ స్వామి ,పాలక వర్గ సభ్యులు రమేష్, పుట్ట రాజు, ప్రవీణ్, సరోజన, రుచిత , మల్లవ్వ, దేవవ్వ , గ్రామస్తులు మరియు, ఉమడి దోమకొండ మండల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండటం అత్యంత అవసరం...




సూర్యపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర): సూర్యపేటలోని ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్‌లో ఒక విశిష్టమైన మోటివేషనల్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మోటివేషనల్ స్పీకర్, బిజినెస్ స్ట్రాటజిస్ట్ వేణు కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు వేర్వేరు సెషన్లలో ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండటం అత్యంత అవసరమని, క్రమశిక్షణ పట్టుదలతో చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఒక గోల్‌ను నిర్ణయించుకుని, దాన్ని సాధించేందుకు కృషి చేస్తే విజయం తప్పకుండా సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట మున్సిపల్ చైర్పర్సన్ నివేదిత లక్షాధికారు , మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ లు డాక్టర్ రామ్మూర్తి ,బైరు శైలేందర్, ఈదా ప్రవీణ్, ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పాఠశాల కరెస్పాండెంట్ చీకూరి సాయి కృష్ణ , ప్రిన్సిపల్ రేవతి , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాట్రపల్లి గ్రామంలో సీసీ రోడ్ శంకుస్థాపన, హైమాస్ట్ లైట్లు ప్రారంభం



మక్తల్ మార్చి 26 (విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ నిధులతో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులు సాంక్షన్ చేయబడినవి. ఇందులో భాగంగా 232 మీటర్ల సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతుల మీదుగా సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా, ఇటీవల ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు కూడా ఈరోజు బి. కొండయ్య గారి చేతుల మీదుగా ప్రారంభించి, గ్రామానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ సర్పంచ్ గంటా బాలరాజు, నారాయణరెడ్డి, ఓబులేష్, భూత్పూర్ కురువ హనుమంతు, బ్యాటరీ రాజు, బీజేపీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాట్రపల్లి గ్రామ ప్రజలు పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మకి గ్రామ అభివృద్ధికి చేసిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు: టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ మార్చ్26:(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. శ్రీరాముని జీవితం సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠలకు ప్రతీకగా నిలిచిందని, ఆయన ఆచరణలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఆనందం, ఐక్యత, శాంతి పరిపూర్ణంగా నెలకొనాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో పరస్పర గౌరవం, సహనంతో కూడిన వాతావరణం నెలకొల్పడంలో శ్రీరాముని సిద్ధాంతాలు అందరికీ ప్రేరణగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా భక్తులు ఆధ్యాత్మికతతో పండుగను జరుపుకోవాలని, సంప్రదాయాలను కాపాడుకుంటూ సామాజిక బాధ్యతను గుర్తుంచుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# నేడు సీతారాముల కళ్యాణం....

నారాయణపేట మార్చి 26 (విజన్ ఆంధ్ర): నారాయణపేట పట్టణంలోని ఆర్ టిసి కాలనీ తాయమ్మ దేవాలయం దగ్గర శ్రీరాముని జన్మ నక్షత్రం ప్రకారం నేడు శుక్రవారం ఉదయం 9:30నుండి మధ్యాహ్నం 12:30వరకు సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు కాలనీ వాసులు తెలిపారు అనంతరం అన్నదానకార్యక్రమం ఉంటుందని భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికృపకు పాత్రులు కాగలరని కోరారు

# బోడుప్పల్ గౌడ సంఘం ఎవరి పేరు మీద ఉందో బహిర్గతం చేయాలి

**సంఘంలో ఎ,బి గ్రూపులు లేకుండా వాటాలు సమానంగా పంచాలి**
**గౌడ సంఘం నాయకులు**
**పొన్నం రవి గౌడ్ డిమాండ్**
**సంఘం నాయకులతో విలేకరుల సమావేశం**




బోడుప్పల్, మార్చి 26 (విజన్ ఆంధ్ర): బోడుప్పల్ గౌడ సంఘంలో ఎ,బి గ్రూపులు లేకుండా వాటాలను సమానంగా పంచాలని గౌడ సంఘం నాయకుడు పొన్నం రవి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బోడుప్పల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గౌడ సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. గత కొన్ని రోజులుగా కొంతమంది గౌడ సంఘం నాయకులు తన కుటుంబానికి సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. నిన్న జరిగిన పత్రికా సమావేశంలో పాల్గొన్న నాయకులకు బాధ్యత ఉంటే, బోడుప్పల్ ప్రధాన రహదారిపై ఉన్న గౌడ సంఘం భవనం ఎవరి పేరులో నమోదైందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.
దమ్ముంటే ఆ భవనాన్ని గౌడ సంఘం పేరుమీదకు మార్చాలని, అలా చేసిన వెంటనే ఇందిరా నగర్‌లో ఉన్న షెడ్లను మార్చుతానని తెలిపారు. దీనికి సంబంధించిన తేదీ, సమయాన్ని వారు ప్రకటించాలని సవాల్ విసిరారు.
గౌడ సంఘం కంపౌండ్ వాల్‌ను తానే కూల్చివేశానని వచ్చిన ఆరోపణలు అసత్యమని, మున్సిపల్ అధికారులు కూల్చివేశారని చెప్పారు. ఈ విషయాన్ని సర్కిల్ కార్యాలయంలో తేల్చుకుందామని హెచ్చరించారు.
తాను నిజంగా కూల్చివేసినట్టు నిరూపితమైతే తాను తన కుటుంబంతో సహా సంఘానికి రాజీనామా చేస్తానని, లేదంటే ఆరోపణలు చేసిన వారు తమ వైఖరిని పరిశీలించుకోవాలని సవాల్ చేశారు. ఇతరులపై బురద చల్లే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. తాను ఎన్నిసార్లైనా బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం వెంకటేష్ గౌడ్, వి.లింగం గౌడ్, చెన్నగొని అశోక్ గౌడ్, వర్కాల బాలమణి, పొన్నం తరుణ్ గౌడ్, కొల్ల రాజలింగం గౌడ్, పుజారి సత్యనారాయణ గౌడ్, పొన్నం రఘువీర్ గౌడ్, తీర్మాని శంకర్ గౌడ్, కె.రవి గౌడ్, పొన్నం సాయి గౌడ్, తీర్మాని వంశీ గౌడ్, వర్కాల శివకిషోర్ గౌడ్, పొన్నం కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి : డాక్టర్ కె వి. కృష్ణారావు



ఖమ్మం, మార్చ్26 విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# రుమాటిక్ వాల్వులర్ హృదయ వ్యాధికి ఆధునిక వైద్య సేవలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ): అజర హాస్పిటల్స్ లో 60 సంవత్సరాల వయస్సు గల పురుష పేషెంట్ సంక్లిష్ట రుమాటిక్ వాల్వులర్ హృదయ వ్యాధి ఉన్న నేపథ్యంలో సమగ్ర మరియు ఆధునిక వైద్య సేవలను అందించింది. పేషెంట్ ని 19/02/2026 న ఆసుపత్రిలో చేర్చారు. ప్రామాణిక వైద్య విధానాల ప్రకారం, కరోనరీ అంజియోగ్రఫీ సహా పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించబడ్డాయి. పేషెంట్ పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, 04/03/2026 న కార్డియోవాస్కులర్ మరియు థొరాసిక్ శస్త్రచికిత్స నిపుణుల పర్యవేక్షణలో అధిక ప్రమాదంతో కూడిన మిత్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (ఎంవీర్ ) మరియు ట్రైకస్పిడ్ వాల్వ్ రిపేర్ విజయవంతంగా నిర్వహించబడింది.

శస్త్రచికిత్స మరియు తక్షణ శస్త్రానంతర నిర్వహణ అన్ని ప్రామాణిక వైద్య మార్గదర్శకాల ప్రకారం జరిగింది. శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ కి దీర్ఘకాలిక క్రిటికల్ కేర్ అవసరమైంది. మెకానికల్ వెంటిలేషన్ మరియు సిటీ ఐ సి యు, ఎం ఐ సి యు లో నిరంతర పర్యవేక్షణ అందించబడింది. చికిత్స సమయంలో మల్టీ–ఆర్గన్ డిస్ఫంక్షన్ వంటి తీవ్రమైన సంక్లిష్టతలు అభివృద్ధి చెందాయి. ఆసుపత్రి వైద్య బృందం తక్షణమే అధునాతన యాంటీబయాటిక్, యాంటీఫంగల్ చికిత్సలు, రెనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హీమోడయాలిసిస్), ట్రాకియోస్టమీ వంటి చికిత్సలను ఆధారభూత వైద్య ప్రమాణాల ప్రకారం అమలు చేసింది. ఈ పేషెంట్ మొత్తం 31 రోజులపాటు ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందించబడింది. ఈ కాలంలో నిరంతర మల్టీడిసిప్లినరీ కేర్ మరియు సమగ్ర నిర్వహణ ద్వారా పేషెంట్ పరిస్థితిలో కొంత మెరుగుదల మరియు మధ్యమధ్యలో అతని పరిస్థితి స్థిరత్వం కనిపించింది. దీర్ఘకాలిక క్రిటికల్ కేర్ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, పేషెంట్‌ని మరింత ఉన్నత స్థాయి కేంద్రానికి తరలించే ప్రణాళిక రూపొందించబడింది. చికిత్స మొత్తం కాలంలో, పేషెంట్ కుటుంబ సభ్యులతో వైద్య బృందం పారదర్శకంగా మరియు నిరంతరంగా సమాచారాన్ని పంచుకుంది.

పేషెంట్ ఆరోగ్య పరిస్థితి, భవిష్యత్ పరిస్థితులు మరియు కొనసాగుతున్న చికిత్స అవసరాలపై సమగ్ర కౌన్సెలింగ్ ఇవ్వబడింది. తదుపరి, పేషెంట్ కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక క్రిటికల్ కేర్ కొనసాగించడంలో ఆర్థిక ఇబ్బందులను వ్యక్తం చేశారు. అందువల్ల, కుటుంబ సభ్యుల సమ్మతితో, పేషెంట్ని ఉన్నత కేంద్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. అంబులెన్స్‌లో తరలింపు సమయంలో, పేషెంట్కి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ జరిగింది. వెంటనే సీపీఆర్ (సిపిర్ ) వంటి అత్యవసర పునరుద్ధరణ చర్యలు చేపట్టినప్పటికీ, అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి మరియు పేషెంట్ని రక్షించలేకపోయాము. అజర హాస్పిటల్ అన్ని అవసరమైన వైద్య చికిత్సలు, పర్యవేక్షణ మరియు సహాయక సేవలు ప్రామాణిక చికిత్స మార్గదర్శకాల ప్రకారం అందించబడినట్లు మరోసారి ధృవీకరిస్తోంది. మా ఆసుపత్రి ఎల్లప్పుడూ ఉన్నత నాణ్యత, నైతికత మరియు పేషెంట్ కేంద్రిత సేవలను అందించడంలో కట్టుబడి ఉంటుంది.

# కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి..

## పోలీస్ శాఖ పెండింగ్ సమస్యలపై 40% అన్యాయం వెంటనే పరిష్కారం చేయాలి..

## - శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే నాయిని.



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర శాసనసభలో ఈ రోజు జరిగిన సమావేశంలో వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కీలక ప్రజా సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు అధిక శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా సాధించిన కోచ్ ఫ్యాక్టరీ ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో సుమారు 20 కోట్ల నిధులు కేటాయించి భూ సేకరణ చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంలో సోనియా గాంధీ మరియు మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై అన్ని పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపాలని ఆయన కోరారు. పోలీస్ శాఖ సమస్యలపై కూడా స్పందించిన ఎమ్మెల్యే నాయిని.. మల్టీ జోన్ ప్రమోషన్లు, ఏఆర్ నుంచి సివిల్ విభాగానికి కన్వర్షన్ వంటి అంశాలు చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. 40 శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడం వల్ల పోలీస్ సిబ్బందికి తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి దాదాపు 20 సంవత్సరాలు వెనుకబడిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఈ సమస్యలను పరిష్కరించాలని సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.

# హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు 4 సంవత్సరాల జైలు శిక్ష

## జిల్లా ఎస్పీ డి.జానకి




మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు కోర్టు శిక్ష నాలుగు సంవత్సరాల శిక్ష విధించింది. చన్నారెడ్డిపల్లి గ్రామ పరిధిలో జరిగిన ఘటనలో, భూవివాదం కారణంగా నిందితులు ూ1: యెరుకలి వెంకటయ్య, ూ2: యెరుకలి శ్రీను, ూ3: యెరుకలి మల్లేష్ కలిసి బాధితుడు యెరుకలి చెన్నయ్యపై హత్యకు యత్నించారు. ముందుగా పథకం ప్రకారం ూ1 మరియు ూ3 కర్రలతో దాడి చేయగా, ూ2 కత్తితో పొడవడం జరిగింది. ఈ దాడిలో బాధితుడు తల, భుజాలు, వెన్ను మరియు చేతులపై తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన నవాబ్‌పేట్ పోలీసులు వేగంగా స్పందించి నిందితులను అరెస్ట్ చేశారు. కేసు క్రైం నంబర్ 31/2023 గా నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో విచారణ అనంతరం, గౌరవనీయ ప్రధాన సహాయ సెషన్స్ కోర్టు, మహబూబ్‌నగర్ తీర్పు వెలువరించింది. గౌరవ న్యాయమూర్తి వి.ఈశ్వరయ్య ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు, రూ.6,000 జరిమానా (ప్రతి ఒక్కరికి రూ.2,000) విధించారు. అదనంగా, బాధితుడికి పరిహారంగా మొత్తం రూ.30,000 (ప్రతి నిందితుడు రూ.10,000 చొప్పున) చెల్లించాలని ఆదేశించారు. ఈ కేసును సమర్థవంతంగా విచారించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి జి.పురుషోత్తం, ఎస్ఐ (అప్పటి), అదనపు ప్రజాప్రతినిధి మొహమ్మద్ అవేజ్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ విక్రం ఎస్ఐ, అసిస్టెంట్ సెషన్స్ కోర్టు లైజన్ ఆఫీసర్ కె.నర్సింహులు మరియు సంబంధిత పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.జానకి అభినందించారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నారని, ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# కొత్తపేట పాఠశాలలో శ్రీరామ నవమి వేడుకలు



జన్నారం, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర) : కొత్తపేట గ్రా మ ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామ నవమి వేడు కలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమిని పుర స్కరించుకుని గురువారం రోజున జన్నారం మండ లంలోని కొత్తపేట గ్రామంలో వున్న ప్రభుత్వ పాఠశా లలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు చిన్ని రామయ్యగా, సీతమ్మ తల్లిగా వేష ధారణతో చేసిన ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు లు బిక్కు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవ గాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయిని సౌందర్య విద్యార్థులకు రామాయణ విశిష్టతను పూర్తిగా అర్థమయ్యే విధంగా వివరించారు.

# శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు


భూదాన్ పోచంపల్లి మార్చి 26 : భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో గురువారం. శాంతినికేతన్ పాఠశాల ఆవరణలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు విద్యార్థులు రాముడు సీత లక్ష్మణుడు అంజనేయ వేషధారణలో పలువురిని. ఆకట్టుకున్నాయి చిన్నారులు కోలాటాలతో ప్రదర్శనాలు నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభను కనపర్చాలని సూచించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం సిహెచ్ సుధా కే లలిత. రవళి ,సంధ్య ,శారద,దివ్య ,జ్యోతి,కేత, రమ్య, అనూష ,సౌమ్య మాధవి,దీపిక ,ఆఫ్రిన్ విద్యార్థులు పాల్గొన్నారు

# సింగారంలో యన్ యస్ యస్ వేసవి ప్రత్యేక శిబిరం



నారాయణపేట మార్చి 26( విజన్ ఆంధ్ర) : నారాయణపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీ వసంత అధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఏడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా గురువారం యూనిట్ – 3 వాలంటీర్లు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని . పరిసరాలు శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు చూసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ప్రధాన వీధులతో పాటు 1,2,3 వార్డులోని రోడ్డులపై చీపుర్లతో ఊడ్చి చెత్త చెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, యన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారి సంగీత, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, సాత్వీక, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక




జన్నారం, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర) : ధర్మారం గ్రా మ ప్రభుత్వ పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైయ్యారు. జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఉన్న ప్రాథమి కోన్నత పాఠశాలకు చెందిన సందీప్, అవంతిక, తన్మయిశ్రీ, హర్షిని, ఆరుష్, హల్య, శ్రీజన్ కుమార్, కీర్తన అనే 8 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారని గురువారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబడి సత్తన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించి మిఠాయి తినిపించిన అనంతరం ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందించడం తోపాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ప్రజలు ప్రభుత్వ పాఠ శాలలలోనే పిల్లలను చే ర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సాత్పడి నర్సయ్య, సాధుల నర్సయ్య, నా గన్న, శ్రీనివాసరావు, జే. కృష్ణవేణి, బి.కృష్ణవేణి, వ సంత, పిపిఈ ఉపా ధ్యాయురాలు రచన తదిత రులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పలు రామాలయాలలో పట్టు వస్త్రాలు సమర్పించిన కవిత దంపతులు.

### నిజామాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత ప్రెస్ మీట్ కీలక ప్రకటన



నిజామాబాద్ మార్చ్26:( విజన్ ఆంధ్ర): శ్రీరామ నవమి సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేయనున్నారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ వేదికగా ఆమె చేయనున్న ప్రకటనపై ఆసక్తి నెలకొంది. నిజామాబాద్ జాగృతి కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. అంతకు ముందు శ్రీ రఘునాథ ఆలయం (ఖిల్లా రాంమందిర్) లో జరిగే శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొంటారు. శ్రీ సీతారాముల కళ్యాణంలో తన భర్త దేవనపల్లి అనిల్ తో కలిసి కవిత పాల్గొంటారు. శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. శ్రీరామ నవమి సందర్భంగా రాముల వారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్రంపై ఉండాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు.

పలు రామాలయాల్లో పట్టు వస్త్రాల సమర్పణ

ఏటా శ్రీరామ నవమి సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజవవర్గ పరిధిలోని రామాలయాల్లో కవిత దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీ. ఈ ఏడాది రఘునాథ స్వామి ఆలయంలో కవిత దంపతులు స్వయంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. డిచ్ పల్లి, బోధన్, ఆర్మూర్ సిద్దుల గుట్ట, పోచంపాడు, జగిత్యాల్ ధరూర్ క్యాంప్, విద్యానగర్ రామాలయం, కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని వాల్గొండ రామాలయాల్లో కవిత దంపతుల తరఫున వారి ప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పించున్నారు. శ్రీరామ నవమి వేడుకల్లో కవిత తో పాటు జాగృతి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ

## జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్చార్జ్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం స్థానిక సినిమారోడ్ లోని జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో 98వ మహాజన సభ కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆర్థిక స్థితిగతులు, బడ్జెట్ అంచనాలు, ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా బ్యాంకు వ్యయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బ్యాంకు ఖర్చులను తగ్గించి, లాభాల బాటలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ప్యాక్స్ పరిధిలో రుణాల రికవరీ ఆశించిన స్థాయిలో లేని చోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రికవరీ రేటును పెంచడం ద్వారానే బ్యాంకు బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సహకార సంఘాల బలోపేతం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తుందని వివరించారు. నానో యూరియా స్టాక్ ను అధిక మొత్తంలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఈఓ రవి కుమార్, జీఎం సూర్య ప్రకాష్, డిఆర్ ఓఎస్డి సింహచలం, సీనియర్ అధికారులు, పిఏసిఎస్ పిఐసి చైర్మన్లు, నాబార్డ్, బ్యాంకు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టాస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు పదవ తరగతి

**ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు**

**ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు**

**ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టాస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు పదవ తరగతి, ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9:00 నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఉంటాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 4 పదవతరగతి, 3 ఇంటర్మీడియట్‌కు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీటీవీ కెమెరాల నిఘా ఉండాలని, తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణా, భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7 గంటల నుండే ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. అదే విధంగా మార్చి 29 ఆదివారం రోజు జరగనున్న 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షపై కలెక్టర్ సమీక్షిస్తూ,. జిల్లాలో సుమారు 20,000 మంది గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా చూడాలని లెర్నింగ్ సెంటర్ల నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. వారందరికీ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, బేస్‌లైన్ టెస్టులకు హాజరుకాని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్లు అశోక్, సుజాత్ ఖాన్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు శైలజా, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాకాబందిలో ఆదిలాబాద్ జిల్లా

**జిల్లావ్యాప్తంగా 28 చెక్పోస్టుల ఏర్పాటు.**

**రాత్రి 9:00 గంటల నుండి రాత్రి 12:00 వరకు జిల్లాలో పూర్తిగా సరిహద్దుల్లో, పట్టణాల్లో ఏకకాలంలో నాకాబంది నిర్వహించిన జిల్లా పోలీసులు.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అక్రమ రవాణల కు చెక్.**

**41 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు,13 నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం.**

**జిల్లాతో మహారాష్ట్ర సరిహద్దుల్లో, అంతర జిల్లా సరిహద్దుల్లో, పట్టణాల్లో వాహన తనిఖీలు.**

**స్వయంగా నాకాబంది చెక్ పోస్ట్ లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, (విజన్ ఆంధ్ర) గత రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఆదేశాల మేరకు బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్లో పరిధిలో 28 చెక్పోస్ట్ అనే ఏర్పాటు చేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. నిబంధనలు అతిక్రమించి నంబర్ ప్లేట్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ, లైసెన్స్ లేకుండా తిరుగుతున్న వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో చెక్ పోస్టను ఏర్పాటు చేసి కట్టడి చేయడం జరిగిందని తెలిపారు. గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని మైనర్లు వాహనాలు నడుపుతున్న క్రమంలో పరిశీలించడం జరిగింది, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులను పరిశీలించడం జరిగింది. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించడం జరిగింది. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 41 డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నంబర్ ప్లేట్ లేని 13 ద్విచక్ర వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు ఒక కారు ఒక కంటైనర్ వాహనం స్వాధీనం చేసుకున్నట్లు, అదేవిధంగా జైనథ్ పిప్పర్ వాడ చెక్పోస్ట్ వద్ద అక్రమంగా అనుమతులు లేకుండా రెండు బొలెరో వాహనంలో తరలిస్తున్న ఆరు ఎడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మావల ఎస్హెచ్ఓ రాహుల్ కాంత్ , సిఐలు ఎస్సైలు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్ఐ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తాంసీ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించిన మడపాచీ సంతోష్ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం పరామర్శించారు.భీంపూర్ మండలం కరంజి (టి) గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, భీంపూర్, తాంసి తహసీల్దార్లు రమేష్, లక్ష్మీ, కలెక్టరేట్ ఏవో వర్ణ, రెవెన్యూ అధికారులు కార్తీక్, రాజేశ్వర్, కుటుంబ సభ్యులు సంగీత, చంద్ర శేఖర్, రుతిక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా







ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం పై రైతు శిక్షణ, ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 21,000 విత్తన కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఒక్కో కిట్ విలువ సుమారు ₹500 ఉంటుందని తెలిపారు. రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. భూమి లేని వారు తేనెటీగల పెంపకం వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించేందుకు కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు నాబార్డ్, ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా 35% నుండి 45% వరకు సబ్సిడీ లభిస్తుందని, ఇందుకోసం రైతులు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ లుగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఎఫ్.పి.ఓలకు అవసరమైన భూమిని కేటాయించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వినియోగించాలని, ఆవు పేడ, మూత్రంతో చేసే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఎస్టీ రైతులకు ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో 7 నుండి 10 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వెల్లడించారు. రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 14416 కి కాల్ చేయాలని సూచించారు. పలువురు రైతులు వినాయక్ చౌక్ లోని రైతుబజార్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరగా, కమిటి ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు శాస్త్రవేత్తలు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, ప్రకృతి సాగు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయల విత్తన, ఇతర కిట్లను కలెక్టర్ పంపిణీ చేసి తేనెటీగల పెంపకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, శాస్త్రవేత్త మల్లేష్, ఉద్యానవన అధికారులు అలేఖ్య, క్రాంతి కుమార్, ఏవో అష్రఫ్, రైతు సంఘం నాయకులు గోవర్ధన్ రెడ్డి, రైతులు, గ్రామస్తులు, ఇతర ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యునెస్కో ద్వారా ప్రచురితమైన పుస్తకంలో ఆదివాసీ ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గురించి ప్రస్తావన






ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26,( విజన్ ఆంధ్ర ) న్యూ ఢిల్లీ లో జరుగుతున్న రెండు రోజుల 10వ జాతీయ జనజాతి మరియు లోక్ సంస్కృతి సాహిత్య ఉత్సవంలో రెండవ రోజు కార్యక్రమంలో యునెస్కో లింగ విద్యా జాతీయ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ హుమా మసూద్ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్ గోండి భాషా రచయిత తొడసం కైలాష్ తాను గోండి, కొలామి, తోటి తెగలలో ప్రచురింపబడని, మౌఖిక సాహిత్యం, పౌరాణిక పాటలు, కథలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తొడసం కైలాష్ గోండి భాష పరిరక్షణ కొరకు చేస్తున్న కృషిని హుమా మసూద్ కొనియాడారు. ఈ సందర్భంగా హుమా మసూద్ మాట్లాడుతూ. "నేను గతంలో కైలాష్ గిరిజన భాషల పరిరక్షణ కోసం తాను చేస్తున్న కృషిని విన్నాను. ఆయనతో గతంలో ఫోన్ లో మాట్లాడాను. కానీ ఇప్పుడు ఆయనను నేను ప్రత్యక్షంగా చూశాను, ఆయనతో వేదిక పంచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది అని చెప్పారు. కైలాష్ గోండి భాష కు చేస్తున్న కృషి మెచ్చుకుంటూ తాము గతంలో ఆయన గురించి భాషా మ్యాటర్ అనే 168 పేజీల పుస్తకం లో 46 వ పేజీలో తొడసం కైలాష్ గోండి కొలామి భాషలకు చేస్తున్న కృషిని గురించి ప్రస్తావించాము. భవిష్యత్తులో ఆయనతో ఒక సినిమా తీయాలని అనుకుంటున్నాము" అని చెప్పారు. ఆ తరువాత తొడసం కైలాష్ తో డాక్టర్ హుమా మసూద్ ఫోటో దిగి యునెస్కో ప్రచురించిన ' భాషా మ్యాటర్ కైలాష్ కి బహుకరించారు.

# మహిళా ఆపద్బాంధవురాలు "పోలీస్ అక్క"

**ప్రజలలో విశేష ఆదరణ పొందుతున్న పోలీసు అక్క కార్యక్రమం.**

**బాలికలు స్వయంగా చేస్తున్న ఫిర్యాదులు**

**ఈ సంవత్సరం 17 బాల్యవివాహాలు నిలిపివేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అక్క సిబ్బంది.**

**నెల రోజుల వ్యవధిలో 131 అవగాహన కార్యక్రమాలు, 60 గ్రామాలను సందర్శించిన పోలీస్ అక్క సిబ్బంది**

**నెల రోజులలో 25 ఫిర్యాదుల స్వీకరణ.**

**పోలీస్ అక్క సిబ్బందితో సమావేశం.**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలతో అభినందన.**

**అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా లో మహిళలు చిన్నారుల రక్షణకై ప్రారంభించబడిన పోలీసు అక్క అనే కార్యక్రమానికి విశేష ఆదరణ లభించడం జరుగుతుంది. గురు వారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు పోలీసు అక్క సిబ్బందిచే ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా జిల్లావ్యాప్తంగా ప్రజలచే విశేష ఆదరణ పొందుతున్న "పోలీస్ అక్క" సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. బాల్య వివాహేలు నిలిపివేయడంలో, మహిళలపై జరుగు నేరాలు ఆపడంలో, ఆకతాయిల వేధింపులు నిరోధించడంలో బాలికలు ముందుంటూ పోలీసు అక్క కు ఫిర్యాదు చేయడంతో షీ టీం బృంద సభ్యుల సహాయం చెత సమస్యల పరిష్కారాలకు కృషి చేయడం జరుగుతుంది. వేధింపులు గురైన సమయంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ మహిళలకు అండగా ఉంటుంది "పోలీసు అక్క". ఈ నెల రోజుల వ్యవధిలో షీ టీం బృంద సభ్యులచే మరియు పోలీసు అక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా 45 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు జిల్లా పోలీసు వ్యవస్థ ఎలాంటి కష్ట సమయంలోనైనా అత్యవసర సమయంలోనైనా అందుబాటులో ఉంటూ, ఆపద్బాంధవుడిగా వ్యవహరిస్తూ సేవలందిస్తుందని తెలిపారు. చిన్నారులు తమ సొంత కుటుంబ సభ్యులతో ఉండే విధంగా పోలీసు అక్క సిబ్బందికి పాఠశాలల్లో కళాశాలల్లో జరిగే ప్రతి విషయాలను పంచుకోవాలని తెలిపారు. పాఠశాల లో, కళాశాలలో, రోడ్లపై, ఇతర ప్రదేశాలలో ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే డయల్ హండ్రెడ్ లేదా ఆదిలాబాద్ షీ టీం 8712659953 నెంబర్ ద్వారా సంప్రదించి, సహాయం పొందవచ్చును తెలిపారు. నెల రోజుల వ్యవధిలో పోలీస్ అక్క సిబ్బంది 60 గ్రామాలను సందర్శించి 131 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో దాదాపు 25 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఆకతాయి వేధింపుల కారణంగా పదిమంది కి కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరిగిందని. అదేవిధంగా పలువురి పై ఈ పెట్టి కేసులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని. స్వయంగా చిన్నారులు, విద్యార్థులు ఇచ్చిన సమాచారంతో ఇప్పటివరకు 17 బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలరోజుల వ్యవధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విమెన్ పి ఎస్ ఇన్స్పెక్టర్ బిడి ప్రేమ్ కుమార్, షీ టీం బృందం ఏఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, పోలీస్ అక్క సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

## అసెంబ్లీ కార్యదర్శి ఆర్ తిరుపతి కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 26 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా ఉన్న తన పట్ల అధికారులు, మైనార్టీ అధికారులు అధికారిక కార్యక్రమాలల్లో ప్రోటోకాల్ పాటించటం లేదని అలంపూర్ శాసనసభ్యులు విజయుడు అన్నారు. ఈ మేరకు ఆయన అసెంబ్లీ కార్యదర్శి ఆర్ తిరుపతి కి ఫిర్యాదు చేసారు. ప్రభుత్వం తరపున చేసిన రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులకు ప్రోటాఖ్కల్ పాటించక పోగా సమాచారం కూడా ఇవ్వకుండా మైనార్టీ అధికారులు నిర్లక్ష్యం చేశారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం అసెంబ్లీ కార్యదర్శి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర రవాణా శాఖ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల మార్చి 26 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర రావాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గద్వాల నియోజకవర్గంలోని ఆర్టిసి రవాణా వ్యవస్థకు సంబందించిన వినతిపత్రం అందజేసి సమస్యలను మంత్రికి వివరించడం జరిగింది. దీనికి గాను మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. గద్వాల ఎమ్మెల్యే మంత్రివర్యులకు సమస్యలు వివరిస్తూ గద్వాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఆర్ టి సి. బస్సు రవాణా సౌకర్యాలు మెరుగు పర్చాలని, ప్రతి గ్రామానికి బస్టాండ్ లను నిర్మించి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పార్చాలని, రాష్ట్రంలో కొత్తగా వచ్చే ఎలక్ట్రికల్ బస్సులను అధిక మొత్తంలో కేటాయించాలని, గద్వాలలో నూతన ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ నిర్మించాలని, గద్వాల బస్టాండ్ లో అన్ని మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క, మంత్రి వివేక్ వెంకటస్వామి, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టిసి, ప్రిన్సిపల్ సెక్రటరీ రవాణా ఐఏఎస్ వికాస్ రాజు, ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జనగణన 2027ను పక్కాగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



గద్వాల మార్చి 26 (విజన్ ఆంధ్ర): జన గణన 2027ను పక్కాగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్, జనాభా లెక్కల ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనగణనకు సంబంధించిన నియమాలు, విధానాలు పూర్తిగా తెలుసుకుని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాస్థాయిలో రెండు దశల్లో నిర్వహించే జన గణన సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మే 11 నుండి మొదటి దశలో ప్రారంభమయ్యే ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్, హౌస్ ఎన్యూమరేషన్) గృహాల గణన జూన్ 9 వరకు కొనసాగుతుందని, రెండవ దశ ప్రక్రియ 2027 ఫిబ్రవరి 9 వ తేదీ నుండి నిర్వహించబడుతుందని అన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్, వెబ్ పోర్టల్లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో 33 ప్రశ్నల వివరాలను ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సేకరించాలని తెలిపారు. జన గణనలో ఒక్కరినీ వదలకుండా, ఎలాంటి డూప్లికేషన్ లేకుండా ప్రతి వ్యక్తి వివరాలను సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు. మండల, మున్సిపల్ స్థాయిలో అధికారులకు సహాయం అందించేందుకు ఛార్జ్ క్లర్క్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఛార్జ్ క్లర్క్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు మార్చి 30, 31 , ఏప్రిల్ 1 తేదీల్లో క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించి, జన గణన పనులకు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరెక్టరేట్ స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ సుల్తాన్ అలీ, జాయింట్ డైరెక్టర్ లాగర్, సిపిఓ పాపయ్య, ఛార్జ్ క్లర్క్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి

**జిల్లా కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 26 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు ఎన్నికైన సందర్భంగా తొలిసారిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘ నాయకులను జిల్లా కలెక్టర్ అభినందించారు. రాబోయే రోజుల్లో సంఘ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఉద్యోగులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నా వాటిని తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమస్యలను పరిశీలించి తగిన విధంగా పరిష్కరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అదే విధంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఎన్జీవోల సంఘం అనేది పెద్ద క్రమశిక్షణ గల సంఘమని అని దానికి ఒక మంచి పేరు ఉందని అలాగే ప్రజలకు మరియు ఉద్యోగుల సంక్షేమానికి ఇరువురము కలసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్షణ్ రావు కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి వెంకట్ రెడ్డి ఇరుమల్ల శారద సబితా విజయలక్ష్మి సుస్మిత కరుణ పవన్ కుమార్ అస్గర్ అలీ కమలాకర్ కరుణాకర్ కయ్యం శ్రీనివాస్ లవకుమార్ పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అలంపూర్ మార్చి 26 (విజన్ ఆంధ్ర): పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివితే పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా రాసి మంచి ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గణితం పరీక్షకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు ఇప్పటిదాకా అసలే చదవని పాఠ్యాంశాన్ని ప్రస్తుతం చదివితే లాభం లేదని, ఇప్పటికే చదివిన పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలో ప్రశ్నాపత్రం చదివాక ముందుగా వారికి బాగా వచ్చిన ప్రశ్నలను ఎంచుకొని సమాధానం రాయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఎక్కువ మార్కులు తెచ్చుకునేలా సాధన చేయాలని, వంద శాతం ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం గురుకుల విద్యాలయంలోని వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఫుడ్ కమిటీ సభ్యులుగా ఉన్న విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు మెనూ ప్రకారం రుచికరంగా, శుభ్రతతో వంటలు చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల వసతి భవనంలో కలెక్టర్ పర్యటించారు. భవనంలోని గదులు అపరిశుభ్రంగా ఉండడంతో అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం ఇటిక్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి మీసేవ డాష్ బోర్డులో కుల, ఆదాయ, భూభారతి, తదితర దరఖాస్తులను పరిశీలించి నిర్దిష్ట సమయంలోగా









వాటిని పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డు గది, ఇతర విభాగాలను పరిశీలించారు. పొలం సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు ఇబ్బంది కలగకుండా నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. సమీపంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి పలు విభాగాల పనితీరును గమనించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పలుచోట్ల అనవసరమైన వస్తువులు, చెత్తను గమనించిన కలెక్టర్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, గర్భిణీ స్త్రీల సంరక్షణ, టీకాలు, ఔషధాల నిల్వలు, వివిధ రికార్డుల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హై రిస్క్ కేసులను గుర్తించి వెంటనే మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు.

హెమోగ్లోబిన్ స్థాయిలు, బీపీ, షుగర్ వంటి పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, అవసరమైన మందులు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు సమయానికి అందించాలని ఆదేశించారు. చివరగా ఇటిక్యాలలో జరుగుతున్న పంటల సర్వే పనుల పురోగతిపై సంబంధిత వ్యవసాయ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సర్వే విధానం, డేటా నమోదు, సంబంధిత యాప్ వినియోగంపై అధికారుల ఫోన్లో ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు జారీ చేశారు. పంటల వివరాలు, భూమి పరిస్థితి (ఫాలో ల్యాండ్, వేస్ట్ ల్యాండ్, వేకెంట్ ల్యాండ్) వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించి యాప్ లో వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ యాప్ ద్వారా ఈ సర్వే నిర్వహించబడుతున్నందున పంటల విస్తీర్ణం ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా నమోదు పూర్తిగా ఖచ్చితంగా ఉండాలని, ఏవైనా తప్పులు ఉంటే సూపర్వైజర్ స్థాయిలో సరిదిద్దే విధానం ఉన్నప్పటికీ మొదటి నుంచే సరైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. రైతుల వివరాలు, సర్వే నెంబర్లు, మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉన్నందున సందేహాలు ఉంటే రైతులను సంప్రదించి సరైన సమాచారం నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

# ప్రమాదాల నివారణనే ప్రధాన లక్ష్యం

- జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత కార్యక్రమాలు
- అరైవ్ ఆలైవ్ లో భాగంగా రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లకు పెయింటింగ్ కార్యక్రమం
- ప్రమాదాలను నివారించి ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26 (, విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను రక్షించడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై స్పీడ్ బ్రేకర్లకు స్పష్టంగా కనిపించేలా పెయింటింగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాత్రి సమయంలో వాహనదారులు సులభంగా గుర్తించి వేగాన్ని నియంత్రించుకునేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అత్యధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని ఎస్పీ తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ప్రమాదాలను నివారించి ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి సురక్షిత రహదారుల నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

## హైదరాబాద్ 'మహా గర్జన'ను విజయవంతం చేయాలి

**వనపర్తిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పోస్టర్ ఆవిష్కరణ**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఈనెల 29న హైదరాబాదులో జరిగే మహా గర్జన సభ పోస్టర్లు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ సభకు జిల్లాలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ఉపాధ్యక్షులు మహేందర్, శివ, గోవింద్, రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంధన కొరత లేదు: పుకార్లను నమ్మవద్దు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 26,(విజన్ ఆంధ్రా); జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల కొన్ని పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు కనిపిస్తున్న నేపథ్యంలో, పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అపోహలేనని స్పష్టం చేసిన కలెక్టర్, అవసరం లేకపోయినా ప్రజలు బంకుల వద్దకు చేరుకోవడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, పెట్రోల్ బంకుల అసోసియేషన్ ప్రతినిధులు కూడా తమ వద్ద తగిన నిల్వలు ఉన్నట్లు ధృవీకరించినట్లు తెలిపారు.

ఎల్పీజీ గ్యాస్ సరఫరా సాధారణంగానే జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్, సరఫరా ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోందని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు.

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ : పరిస్థితిని దగ్గరగా గమనించేందుకు అదనపు కలెక్టర్లు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు.

పానిక్ బాయింగ్ చేయవద్దు : సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు 'పానిక్ బాయింగ్'కు పాల్పడవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలకు అవసరమైన ఇంధన వనరులు నిరంతరం అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.

## దాహార్తిని తీర్చడం అభినందనీయం

**'మణి కలెక్షన్' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**
**బాటసారులకు మజ్జిగ, లస్సీ పంపిణీ**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేలా వనపర్తి పట్టణానికి చెందిన చిలుకూరు మణి కలెక్షన్ ఆధ్వర్యంలో మజ్జిగ, లస్సి, చలివేంద్రశీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వనపర్తి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న చిలుకూరు మణి కలెక్షన్ నిర్వాహకులు గట్టు శశి ఏర్పాటు చేసిన మజ్జిగ, లస్సి, చలివేంద్ర కేంద్రాలను మాజి కౌన్సిలర్. లక్ష్మి నారాయణ, జిఆర్ బ్రదర్స్ ప్రారంభించారు. అనంతరం పాదచారులు, కార్మికులు, వాహనదారులకు మజ్జిగ, లస్సి పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చల్లటి మంచినీరు, మజ్జిగ వంటి శీతల పానీయాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా రహదారులపై ప్రయాణించే పాదచారులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, రోజువారీ పనుల కోసం బయట తిరిగే కార్మికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ప్రతి ఏడాది చలివేద్రం చిలుకూరు మణి కలెక్షన్ నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, యుగేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**- వనపర్తి డిపోకు కొత్తగా 20 బస్సులు కావాలని విన్నపం**

వనపర్తి, విజన్ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించేందుకు వనపర్తి ఆర్టిసి డిపోకు కొత్తగా 20 ఆర్టీసీ బస్సులు కావాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన అసెంబ్లీ హాల్ 1లో నిర్వహించినా ప్రత్యేక సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు ఆర్టీసీ యాజమాన్యం, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ వైపు రోడ్డులో డిపో గోడలకు అనుసంధానంగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను, వెనకాలకు జరిపి కట్టుకునే విధంగా చేసి రోడ్డు వెడల్పుకు ఆర్టీసీ డిపో యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో కొత్త బస్ డిపో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత డిపో స్థలంలో పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి డిపోకు కొత్తగా 20 బస్సులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వనపర్తి పట్టణంలో రెండు మినీ బస్సులను (సిటీ బస్సు మాదిరిగా) ఏర్పాటు చేయాలని దీంతో వనపర్తి లోని విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి ఆయా మండల కేంద్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వయా



యాపర్ల గుమ్మడం, గుమ్మడం తండా, చిన్న గుమ్మడం కలుపుతూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే వనపర్తి నుంచి వయా మానాజిపేట్ మహబూబ్నగర్కు నాలుగు ట్రిప్పులు అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వనపర్తి – పెద్దమందడి మండల కేంద్రానికి షటిల్ బస్ ఏర్పాటు చేసి రోజు పది ట్రిప్పులు తిరిగేలా చూడాలన్నారు. వనపర్తి జిల్లా.. రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి ( RTO )నూతన భవన నిర్మాణం కోసం అప్పయ్యపల్లి దగ్గర కేటాయించిన స్థలంలో వెంటనే కార్యాలయ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకోరారు. అదేవిధంగా వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లోని ఆర్టీసీ బస్టాండ్లలో నిర్మించనున్న జజ బెడ్‌లకు సంబంధించి వనపర్తి బస్టాండ్ కు 2.50 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అదేవిధంగా పెబ్బేరు బస్టాండ్ లోని ఎఎ బెడ్ నిర్మాణా నికి రూ. 1. 20 కోట్ల రూపాయలు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ సమావేశానికి వర్చువల్ గా హాజరైన కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 26 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం కు మహబూబ్ నగర్ జిల్లా నుండి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సి.ఈ.ఓ రవికాంత్ రెడ్డి లు వర్చువల్ విధానం ద్వారా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇంచార్జి, రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఉమ్మడి జిల్లాల కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇంచార్జి లతో, సభ్యులతో చర్చించి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ బడ్జెట్ ను ఆమోదించారు. సిబ్బంది సర్వీస్ రూల్స్ లో మార్పులు, రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు, సహకార బ్యాంక్ ద్వారా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు చేపట్టడం, మహిళా సంఘాలకు రుణాలు ,డిపాజిట్ సేకరణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించి సూచనలు చేశారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.